Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS FRIDAY 28-4-1944 No 24

విమానయాన అభివృద్ధి: దశవర్షప్రణాళిక

15 కోట్ల రూపాయల వ్యయం: 111 విమానాశ్రయాల నిర్మాణం

పునర్నిర్మాణ సంఘం వారి నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:

ఇండియా ప్రభుత్వం యుద్ధానంతరం విమానమార్గాలను ఏర్పాటు చేయడానికి ఒక కార్యక్రమాన్ని నిర్ణయించింది విమానయాన పునర్నిర్మాణ సంఘం వారు ఈ కార్యక్రమాన్ని ఆమోదించారు. ప్రభుత్వం యుద్ధానంతరం దశవర్ష ప్రణాళికను తయారుచేసింది. ఈ ప్రణాళికకింద 15 కోట్ల 50 లక్షల రూపాయలను వ్యయపరుస్తారు. దేశంలో మొత్తం 111 విమానాశ్రయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది లక్షకుపైగా జనాభాగల పట్టణాలలో 46 పట్టణాలకు విమానాశ్రయాలు ప్రత్యేకించబడుతవి, ఈ షెడ్యూలులో 9 పట్టణాలను మాత్రం చేర్చలేదు. మిగతా 65 విమానాశ్రయాలలో 29 ఆశ్రయాలకు 50,000 కు పైగా జనాభాగల పట్టణాలలో ఏర్పాటు చేస్తారు. మిగతా 36 విమానాశ్రయాలు 50,000 కు తక్కువగా జనాభాగల పట్టణాలలో స్థాపించబడుతవి. 50 వేల జనాభాకుపైగా వున్నప్పటికీ ఈ షెడ్యూలులో 56 పట్టణాలు ప్రత్యేకించబడలేదు. ప్రపంచవిమానయానానికి సైతం ఉపయోగపడేటట్లుగా నాల్గు నగరాలలో విమానాశ్రయాలు వుండాలని ప్రభుత్వంవారి ఉద్దేశం. ఇది కరాచీ, కలకత్తా, ఢిల్లీ, బొంబాయి, కరాచీ, కలకత్తాలు దేశంలో డిస్ట్రిబ్యూటింగ్ కేంద్రాలుగాకూడా పనిచేస్తుంటవి.

దేశవిమానయానవిధానంలో ఈ 11 మార్గాలకు స్థానం వుంటుంది. 1. కరాచీ-కొలంబో, 2 కలకత్తా- పెషావర్, (బహుశా కాబూల్‌వరకు) 3. కరాచీ-ఢిల్లీ, 4 బొంబాయి- కలకత్తా, 5. కలకత్తా- కొలంబో, 6. ఢిల్లీ- మద్రాసు, 7. బొంబాయి- ఢిల్లీ, 8 కలకత్తా- రంగూన్, 9. కరాచీ-క్వెట్టా, 10. కలకత్తా అస్సాం, 11. మద్రాసు- బెంగుళూరు-కొచిన్.

ఈ 111 విమానాశ్రయాలలో 91 ప్రస్తుతం వున్నవే. ఇకపోతే 20 మాత్రమే కొత్తగా నిర్మించబడవలసి వుంటుంది. 111 విమానాశ్రయాలలో 78 లో రాత్రిపూట విమానయానం సాగించడానికి సైతం సౌకర్యాలు వుంటవి.

కరాచీ విమానాశ్రయంలో ఒక పెద్ద హోటలును (100 పడక గదులతో) నిర్మించాలనే ప్రతిపాదనకూడా వున్నది. కలకత్తా, బొంబాయి, ఢిల్లీలకు కూడా ఇదే లాంటి హోటళ్లు వుండాలని సూచింపబడింది.

దేశ విమానయానాన్ని అంతర్జాతీయ విమానయానాన్ని అభివృద్ధి చేసుకోవాలనే అంశాన్ని పునర్నిర్మాణ సంఘసభ్యులు ఆమోదించారు. జే. ఆర్. డి. తాతా; ఏ. ఎఫ్. జి. కెంబ్రిడ్జి, సర్. పదంపట్ సింఘానియా, సర్. హైనూపర్, జి. ఎల్ మెహతా, సిడికీ, రుప్‌చంద్ గారలు ఇందులో సభ్యులు.

దేశంలో విమానయానాన్ని ముందు అభివృద్ధి చేసుకోవడం అవసరమనీ, పరస్పరవిమానయాన సౌకర్యాలకోసం అన్య రాజ్యాల అధికారాలను సంపాదించాలనీ కొంతమంది సభ్యులు సూచించారు. ఇట్టి పద్ధతివల్ల ప్రయోజనంలేదని మరికొందరు విమర్శించారు. దేశంలో విమానయానంపై భారతీయ కంపెనీలే అధ్వర్యం వహించాలనే అంశంపట్ల అనధికారసభ్యులు ఏకీభవించారు. ప్రభుత్వ యాజమాన్యం కింద వుంచడం కంటే ప్రైవేట్ కంపెనీల ద్వారా నడపడమే మంచిదని చాలామంది సభ్యులు అన్నారు. ప్రారంభదశలో ప్రభుత్వం ఆర్థికసహాయం చేయడం అవసరమనీ, యిట్టి సహాయానికి ఒక స్కీము వుండాలనీ సూచించబడింది. ఆల్ ఇండియా ఏర్‌ట్రాన్స్‌పోర్టు లైసెన్సింగ్ బోర్డు ద్వారా లైసెన్సును అందజేయాలని మరొక సూచన.

సర్. రామస్వామి మొదలియార్‌గారు, (సరఫరాశాఖ సభ్యుడు) సర్. జే. పి. శ్రీవాస్తవ వీరిద్దరు కూడా మిగత రాష్ట్రీయ సంస్థాన ప్రతినిధులతోపాటు ఈ సంఘ సమావేశానికి హాజరైనారు. సర్. మహమ్మద్ ఉస్మానుగారు అధ్యక్షత వహించారు.

స్పెయిన్‌తో అమెరికా సంప్రతింపులు

వాషింగ్టన్, ఏప్రిల్ 26:

జర్మనీకి యుద్ధపరికరాల ఎగుమతులను నిలిపివేసే విషయమై అమెరికన్ ప్రభుత్వం స్పెయినుతో సంప్రతింపులు జరుపుతున్నదని అమెరికన్ విదేశాంగ శాఖ ప్రతినిధి తెలియజేస్తున్నాడు.



కొహిమాపట్నంలో అగ్నిజ్వాలలు

చిండిట్లరంగంలో భీకరమగు యుద్ధాలు

మిగతారంగాల్లో మిత్రపురోగమనం

సింహళం, ఏప్రిల్ 27:

కొహిమాకొండ చుట్టూతా మన గస్తీ సేనలు అప్రమత్తమై బాగా ప్రదక్షిణం చేస్తున్నయి. అని ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన తెలుపుతోంది

కొహిమా మంటలతో తగలబడిపోతోంది. కాలుకదిపిన శత్రుసేన ప్రతిదీ గూడా గుండ్లవర్షం గుప్పించేస్తోంది. వేడివి కొండపైపుటకు మనసేన నొకదాన్ని అట్టేబెట్టాం. ఆ కొండను ద్వాదశదిశలా పెద్దకొండలు సమీక్షిస్తూ వుంటయి. వాటన్నిటిపైనా శత్రు ఫిరంగుల ప్రతిష్ఠ జరిగింది. కొహిమాపై వచ్చి పడుతూన్న ప్రధాన శత్రుసేనావాహినికి చక్కని అందుబాటులో వున్నయి. ఈశ్రేణి మార్గాన కొహిమా గ్రామంపై ఫిరంగి వర్షం అవిరళంగా కురిపించవచ్చు.

14 వ సేనలోని రక్షణసేనలు కొన్ని కొండ చుట్టి వస్తున్నయి. "ఇక్కడనుంచి శత్రువు మీకు కనిపిస్తూ వుంటాడు" అని ఒక పలక వీరికి చెబుతోంది. 1500 అడుగుల ఎత్తు వచ్చి ఇంకా చాలామైళ్లు దుర్గాలను దాటుకు పోతేనేగాని లక్ష్యం చేరుకోలేరు. జుబ్జా లోయకు దక్షిణకొనకు వస్తే లక్ష్యాన్ని చేరుకొన్నట్లే. అయితే ఈ లోయ పొడుగునా శత్రుసేనలు నిలిచియున్నయి. వారిపక్కనుంచే మన లారీలు సప్లయిలు, సేనలు తరలిపోవాలి. కొన్నాళ్లుగ దిమాపూరునుంచి వచ్చేమిత్రసేనల సంచలనాన్ని జాగ్రత్తగా శత్రువులు పొంచిచూస్తూనేవున్నారు. ప్రతి లారీ, ప్రతి మైలురాయీ శత్రుఫిరంగి బారిని తప్పించుకోలేవు వీరిని అదలకించటానికి 10 వేల అడుగుల కొక్కమనం కూర్చున్నాం. వానిఫిరంగి నోరు విప్పిందా మన ఫిరంగి నోరు మూయించాల్సిందే ఒక నాడు 6 వేల అడుగుల యెత్తున ఈరంగంలో యుద్ధం కొలచేగవచ్చు. జుబ్జాలోయకు దక్షిణాగ్రాన అనేకగట్టుపై కొహిమా వెలసివున్నదని యిదివరకే తెలుసుకున్నాం.

వర్షాకాలంలో కీలకమైన ఈ కొండపై కూర్చొని శత్రువు భావికార్య క్రమానికి



ఉపక్రమిద్దామని ఎత్తువేశాడు, మత్స్యగాలంవలె వాని వ్యూహరచన తీర్చాడు. అగ్రశ్రేణులకు మన సైనికకటాలు తరలిపోయే కొహిమా దిమాపూరుకొండ్లు వాని గాలపుకుర. గాలపుతాడూ, కొక్కెమూ కొహిమాపట్టూ వేసిన సైనికవలయమే. కొండకు దక్షిణంగా వామభాగంనుంచి శత్రుపోట్లను తప్పించుకోటానికి మనం ముళ్లతీగలు వేశాం. వానిశత్రువ్యూహరచన ఎంతనేర్పుగా తీర్చినా రెండురోజులక్రితం శత్రువలయాన్ని ఛేదించి లోపలకు మన కావలిసేనల పంపగలిగాం. చుట్టి చుట్టి శత్రుస్థావరాలను వీరు అగ్నిదేవునిపరం జేస్తున్నారు. ఇది శత్రువుకు స్థానబలిమి గలిగిన స్థావరమైపోయింది. బ్రిటిషు సేనానిగూడా పరిస్థితిని చులకనగా త్రోసివెయ్యటంలేదు. నిలిచిపోర శత్రువు స్థిరసంకల్పుడయ్యేనా మళ్లీ ఇంకో కారెను ముట్టడిపంటిది సంభవించి తీరవలసిందే. వెనక ఇర్రిత్రియాలో ఇటాలియను కోటను భారతీయసేనలు ముట్టడించిన కథవలె ఇక్కడా నడుస్తోంది. వున్నవాళ్లనైనా ఇంకోచోటకు కదిల్చేయత్నులేదు. శత్రు స్థిరస్థావరాలకొద్దీ, మన ప్రదేశం నూటిగా వుండిపోయింది. కొండలూ అతిక్రమ అయిపోయినయి. ఈ తీరున ఉభయ సేనా వ్యూహాలూ, ఆక్షోహిణులు తీర్చబడి, అహోరాత్రాలు యుద్ధంలో నిమగ్నమైవున్నయి.

కొహిమా ప్రధానమైన స్థానం. ఎందుకంటే-ఇది మంచి రస్తాలకూడలి. ఇండియా, బర్మా సరిహద్దుల్లోని త్రోవలు పోయే ప్రదేశం. దిమాపూరునుంచి వచ్చే చక్కని రాజమార్గం మణిపూరుపు ఇక్కడినుంచేపోతుంది. తూర్పున చిండ్విన్‌కు బర్మాలో ప్రాంతాలకు, ఉత్తరాన బ్రహ్మపుత్రానదీప్రాంతాలకు భారతదేశానికి దారి ఇక్కడే ప్రారంభం అని పరిశీలకుడు 24 వ తేదీన వ్రాస్తున్నాడు.

యుద్ధానికి పూర్వం కొహిమాలో 4,500 నాగాజాతివారు వుండేవారు. వూళ్లో ఒక బజారు, పుస్తకాలు బ..గాలు

3 పేజీ చూడుడు

'ఆంధ్రోద్యమం నాజీవితంలో ఒక అధ్యాయం' —దేశభక్తుడు.

"శ్రీబాగ్ ఒడంబడికే రాయలసీమవారికి హామీ"

ధర్మవరం తాలూకా ఆంధ్ర మహాసభలో కల్లూరు సుబ్బరావుగారి ఉపన్యాసం

ధర్మవరం, ఏప్రిల్ 26:

ధర్మవరము తాలూకా ఆంధ్రమహాసభా సమావేశము నిన్నసాయంకాలము ప్రత్యేకముగ నేర్పరుపబడిన పందిరిలో జరిగినది. గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు రానందువల్ల శ్రీ కల్లూరి సుబ్బరావుగా రధ్యక్షత వహించిరి. శ్రీయుత దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారు సమావేశమును ప్రారంభించుచు నా జీవితములో నీ యాంధ్రోద్యమ మొక యధ్యాయము. ఆంధ్రరాష్ట్రసిద్ధి ముఖ్యాశయము. ఐనను ఇంతవరకు నా కోరిక సిద్ధింపలేదు. మనము చూచుచుండగనే యితరరాష్ట్రము లేర్పడినవి. కాన ఆంధ్రులందరు నొక్కమ్మడిగా రాష్ట్రసిద్ధికై యత్నము సల్పుట కాలంకములు కలుగుచున్నవి. 1918వ సంవత్సరమున శ్రీ బయ్యా నరసింహేశ్వర శర్మగారి యధ్యక్షతక్రింద జరిగిన ఆంధ్రమహాసభలో నీ రాష్ట్రతీర్మానము చేయుటకు గొప్పయలజడి గలిగినది. పశ్చిమాంధ్రదేశములో ప్రచారము చేయుచు నేను కర్నూలుజిల్లా మహానందికి రాగా నపుడు శ్రీ॥ శ్రీ॥ కేశవపిళ్లగారియధ్యక్షతక్రింద విద్యార్థులసభ జరుగుచుండినది. శ్రీ పిళ్లెగారు నే నాంధ్రుడను గానాయని నన్ను బ్రశ్నించిరి. మీ రాంధ్రులలో నాంధ్రు లని నేను చెప్పితిని. అప్పటి స్థితులలో కాంగ్రెసుకార్యక్రమమునకైనను ప్రత్యేకాంధ్రరాష్ట్రము నేర్పరచుట కష్టముగా నుండినది. శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు భాషా ప్రయుక్త రాష్ట్రావశ్యకతను గూర్చి ప్రత్యేకముగా పుస్తకమే వ్రాసిరి. శ్రీ॥ శ్రీ॥ బాలగంగాధర తిలకుగారిసమక్షమున నే నిందువిషయమై వాదింపగా శ్రీ కస్తూరి రంగయ్యంగారు గోవిందరాఘవయ్యరుగారు ప్రతిఘటించిరి. కాని తిలకుగారు నా వాదము నంగీకరించి కాంగ్రెస్ కార్యనిమిత్తము ఆంధ్ర సర్కిలు అని ప్రత్యేకించిరి. నాగపూరు కాంగ్రెసులో మహాత్మా గాంధీగారు భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణము నేర్పాటుచేసిరి. ఆంధ్రసభప్రయోజనములలో ముఖ్యమైనది ఆంధ్రులు ప్రయోజకు లనిపించుకొనుట.

తెలుగుప్రభుత్వము కావలెనన్నమ' తెలుగుగవర్నరే యుండవలె నన్నను, తెలుగులోనే ప్రజావ్యవహారమంతా జరగవలెనన్నను ప్రజాపరిపాలనము లభించిన తప్ప జరగదు. ఆంధ్రసభల ప్రయోజనములలో నొక్కటైన ఆంధ్ర విశ్వవిద్యాలయము పేరుకు సిద్ధించినదికాని యందులో ఆంధ్రత్వము లేదు. ఆంధ్రత్వము ప్రత్యేకముగా గన్పరుపకున్న వికాసము కలగదు. రాయలసీమవారు కోనసీమవారు గుంటూరు సీమవారు వారు వీరనక లేల్లయాంధ్రులు చేరినచే ఆంధ్రరాష్ట్రోద్యమము సర్వతోముఖముగ నభివృద్ధియై ఫలప్రద మగును.

అధ్యక్షుడు
కల్లూరి సుబ్బరావుగారు

రాయలసీమ ఉద్యమము ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు ప్రతిబంధకము కాదు. ప్రత్యేకమైన నేవ ప్రజాసౌకర్యానికే! పూర్వమునుండి కోనసీమ, మొదలైనవి యుండలేదా? శ్రీ పంతులుగా రన్నట్లు ఆంధ్రవిశ్వవిద్యాలయము వచ్చినది కాని సర్వతోముఖాభివృద్ధి కలుగలేదు. అసలాంధ్రవిశ్వవిద్యాలయమే పేరే యుద్దేశముతో నేర్పడినది. దానిని సంస్కరింపవలెను. శ్రీబాగ్ ఒడంబడిక రాయలసీమవారికి గొప్ప హామీ యిచ్చినది. ఆంధ్రసభ ఆంధ్రుల భాషాభివృద్ధికి ముఖ్యముగా తోడ్పడవలెనని జాతీయగీతములు, పదములు, నుడికారములు ఏర్పరుపించి జాతీయతను పరిస్ఫుటము చేయింపవలెను. నా దేశము నా భాషయని ప్రతి యాంధ్రుడు విశ్వసించునట్లు చేయవలెను. ధర్మవరాంధ్ర సభవా రాయుద్దేశమునకై నడుము కట్టవలెను.

శ్రీ శంకరరావుగారు రాప్తాటి సుబ్బదాసుగారలు శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు రాయలసీమ కభయహస్తము చేయుచున్న యమోఘసేవను బ్రశంసించి వారి సన్మానమునకై ప్రయత్నింపవలెనని రి. శ్రీ వట్టెము శ్రీనివాసులుగారు పంతులుగారిని బ్రశంసించి యధ్యక్షునకు వందనము లర్పించిరి.

స్వ. వి.

దీని భావం?

జార్జిరాజుతో చర్చిల్ సమాలోచన

24 గంటల వ్యవధిలో రెండు సార్లు

లండన్, ఏప్రిలు 26:

బ్రిటిషు ప్రధాని చర్చిల్ బకింగ్‌హాం రాజభవనానికివచ్చి రాజుతో సమాలోచన జరిపాడు. గత 24 గంటలలో రాజుతో ప్రధాని సంప్రతించడం ఇది రెండవసారి.

కెనడియన్ దండయాత్ర సేనలను పగలంతా తనిఖీచేసనిమీరట, జార్జిరాజు నిన్నరాత్రి 10 దాటినంగుపీఠిలో ప్రధానితో విందారగించాడు.

అట్లాంటిక్ చార్టర్ సాఫల్యతకు పరపీడన అంతం కావలెను

అంతర్జాతీయ కార్మికసమావేశంలో భారతప్రతినిధి హెచ్చరిక

ఫిలడెల్ఫియా, ఏప్రిలు 25:

పరపీడననుండి విముక్తి పొందే విషయమై అట్లాంటిక్ ప్రణాళిక ఏమాటా చెప్పక చల్లగా వుండిపోయినందువల్ల, ఇండియావంటి దేశములలో విచాల ఆందోళన కలుగుతున్నదని భారతదేశపు మిల్లు యజమానుల ప్రతినిధి డి. జి. మల్‌హార్కర్ గారు నేటి అంతర్జాతీయ కార్మిక మహాసభసమావేశంలో ప్రకటించిరి.

భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధికి అవసరమగు ముడిసరకులు, ఖనిజములు, అర్థబలం, ఉత్సాహం సమస్తం వున్నప్పటికీ ఇంగ్లండు, అమెరికాలలోవలె ఆకర్షణపరిశ్రమలు వృద్ధిపొందలేదని మల్‌హార్కర్‌గారు వెల్లడిచేసిరి. పరుల పీడన నుండి దేశములు స్వేచ్ఛను అనుభవించగల్గితేనే, ప్రపంచ సుస్థిరశాంతికి పునాదులు పడగలవని వారు తెలియజేసిరి.

ధర్మకర్తృత్వ మనండి, మాండేట్ అనండి ఏరూపంగా గానీ బలహీనమగు దేశములను బలవంతమగు రాజ్యములు పీడించుకతినే పద్ధతి వుండదని మిత్రమండలి హామీ ఈయవలెననీ, అదే శాంతిస్థాపనకు మార్గమనీ మల్‌హార్కర్‌గారు ప్రకటించిరి. ఉన్నవారికి లేనివారికీ గల వివాదముల పరిష్కారానికి శాంతియుతమైన మార్గాన్ని సర్వమానవ సౌభాతృత్వవాది మహాత్మాగాంధీ సూచించియున్నాడు; పరుల పీడన నుండి విముక్తి-అనే సిద్ధాంతాన్ని కార్మిక మహాసంస్థ ఆత్మీయం జేసుకొనిపక్షంలో, ఈ సంస్థ ప్రయత్నములన్నీ భగ్నంకాక మానవని మల్‌హార్‌గారు స్పష్టీకరించిరి.

కొందరి తెల్లవారి అభిప్రాయ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిలు 25:

న్యూఢిల్లీండు ఉపప్రధాని, తన ఫిలడల్ఫియాలో జరుగుచున్న 26 వ అంతర్జాతీయ కార్మిక సభాధ్యక్ష ఉపన్యాసములో, యుద్ధానంతరము సాంఘిక పద్ధతులను గురించి, ఈసభ చేయవలసిన పనులను గురించి ముచ్చటించుచూ ఉత్పత్తి అధికమవుటకు ఈ సభకన్న మరెవరు ఎక్కువ చేయలేనట్లు దానిని నిర్మించవచ్చుననీ తెలుపుచూ ఇలాఅన్నట్లు ఇక్కడికి వచ్చిన సమాచారం తెలుపుచున్నది. "కొంతమంది యూరోపియనులు తాము ఉత్తమజాతి వారమని అనుకుంటారు. కాని ప్రపంచంలో ఎపుడు ఎక్కడా కూడా సహజంగా ఉత్తమ జాతులనే వారులేరు. అయితే కొంతమందికి ఎక్కువ అవకాశాలు లభించాయి. ఇవే అందరికీ లభ్యమయితే వారు వీరికి మోస్తరుగానే ఉండేవారు. వారు నాయకత్వం వహించి ప్రపంచాభివృద్ధికి తోడ్పడగలవా రవుతారు. అందరికీ సమానావకాశాలు వచ్చేటట్లుగా చూడటమె ఈ సభ ఆశయం. ఈ సభ తెల్లవారికి మాత్రమేకాదు. అందరి బాగుకు ఏర్పడింది" భారత ప్రభుత్వ ప్రతినిధి అయిన సర్ శామ్యూల్ రంగనాథను గారు సభ సెక్రెట్రీను కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి.

బ్రిటిషు మిలిటరీ రాయబారవర్గం

టర్కిష్ ప్రతినిధులతో సమాలోచనలు

లండన్, ఏప్రిల్ 26.

బ్రిటిషు మిలిటరీ రాయబారవర్గం అంకారానగరానికి వెళ్లిందనీ, టర్కిష్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతింపులు ప్రారంభించిందనీ లండనులో గ్రువపడుతున్నది. టర్కిష్ ప్రభుత్వం జర్మనీకి క్రోమ్ ఎగుమతిని నిలిపివేసిన ఈ సమయంలోనే టర్కిష్, బ్రిటిషుప్రభుత్వం మధ్య ఈ మిలిటరీ సమాలోచనలు జరుగుతుండడం గమనార్హమైన విషయమే. ప్రధాని చర్చిల్ కెయిరో సమావేశానంతరం టర్కిషు రాజకీయవేత్తలతో సంప్రతింపులు ప్రారంభించినప్పుడే, బ్రిటిషు, టర్కిషు మిలిటరీ ప్రతినిధులుకూడా ప్రప్రథమంగా సమావేశమైనారు. ఐదు వారాలపాటు సమాలోచనలు జరిపి ఫిబ్రవరిమాసారంభంలో బ్రిటిషుమిలిటరీ ప్రతినిధులు కెయిరోకు వెళ్లిపోయారు.

బ్రిటిషుమిలిటరీ రాయబారవర్గం పునః సమాలోచనలు జరపడానికి అంకారా చేరినట్లు అంకారా వార్త తెలియజేస్తున్నది. బ్రిటిషు, టర్కిషు మిలిటరీ ప్రతినిధులమధ్య సమాలోచనలు ఫిబ్రవరి 6 వ తేదీన హఠాత్తుగా నిలిచిపోయినవి.

లండను, ఏప్రిల్ 26.

ఇదివరలో బ్రిటిషు మిలిటరీ ప్రతినిధులు టర్కిషు ప్రతినిధులతో జరిపిన రాయబారాలను ఎందుకు ఆపివేయవలసి వచ్చిందో తెలియజేయగలరా అని కామన్సుసభలో ప్రశ్నించగా బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెను చెప్పజాలనని సమాధానం ఇచ్చాడు.

కాకినాడ మున్సిపాలిటీ రద్దు?

కాకినాడ, ఏప్రిల్ 26:

కాకినాడ మునిసిపలు కౌన్సిలు ఎందుచేత రద్దుచేయకూడదో తెలియజేయవలసిన దని అడుగుచు మద్రాసు ప్రభుత్వమువారొక ఉత్తరువు జారీచేసిరి.

స్వ. వి.

రష్యన్‌సేనల విజృంభణ

డ్నీస్టర్ దిగువను తీవ్రసంఘర్షణలు

లండన్, ఏప్రిల్ 26:—డ్నీస్టర్ నది దిగువను విశాలరంగంలో రష్యనులు దెబ్బతీసిరని నేటి జర్మనీ అధికారప్రకటన తెలియజేస్తున్నది.

టిఘినా దక్షిణాన, దుబాసారీ దక్షిణాన తీవ్రంగా సంఘర్షణలు జరుగుతున్నవని రుమేనియా అధికారప్రకటన. డ్నీస్టర్ నది దిగువను రష్యనులు దెబ్బతీసిరని జర్మనులుచేసిన ప్రకటనను రుమేనియా ప్రకటన ధృవపరుస్తున్నది.

యూక్రేనురంగంలో నేడు జరిగిన సంఘర్షణల అనంతరం ఒక రుమేనియా సైనికడివిజను రష్యనులకు లొంగిపోయింది. రెండవ యూక్రేను రంగంలో జర్మనులు తీసిన ఎదురుదెబ్బను రష్యనులు జయప్రదంగా నిరోధించారు.

రైలు ఇంజన్లడుత్పత్తి

తాతాకంపెనీతో ప్రభుత్వరాయబారాలు

బొంబాయి, ఏప్రిలు 26:

బాయిలర్ల నిర్మాణమును ప్రారంభించుటకై ప్రభుత్వమువా రొక ప్రయివేటు కంపెనీతో రాయబారములు జరుపుచుండిరని గతమాసము సర్ ఎవ్వర్డు బెంథాలు గారు కేంద్రభారత శాసనసభలో చెప్పియుండిరి ఈరాయబారములు తాతా కంపెనీతో జరుగుచున్నవి. బ్రాడ్‌గేజి ఇంజనులనుగూడ నిర్మించెదమని తాతా కంపెనీవారు తెలిపియుండిరి. ప్రతిసంవత్సరము కనీసమిన్ని ఇంజనులను కొనెదనని ప్రభుత్వమువారు గారంటీ చేయవలెనని తాతాకంపెనీవారు కోరిరి. ఇంజనుల రుకాణ మొక్కటి చాలునా, లేక కాంచనపారాలలో నొక ప్రభుత్వ రుకాణము, తాతా నగరలో తాతాల రుకాణము మరి యొకటి యుండవలెనా యను విషయమును ఢిల్లీ అధికారులు శ్రద్ధగా విచారించుచున్నట్లు తెలియుచున్నది. ఈ పని నిర్వహింప తాతాలు అన్ని విధముల తగిన వారనియు, వారు కోరిన కనీస గారంటీ యొసంగుచో యుద్ధసమయములో సైతము వారు స్కీమును ప్రారంభింప గలుగగలరనియు యిచ్చట చెప్పుచున్నారు.

దేశాభివృద్ధికిగాను ఈ ప్రయత్నమునకు ప్రభుత్వమువారు దోహద మొసంగవలెనని యిచ్చట వాదించుచున్నారు. ప్రభుత్వమువారు లాభములను నియమింపవచ్చును. కంట్రాక్టును రద్దుచేసి, కొన్ని సంవత్సరముల యనంతరము రుకాణమును తమ అధీనంచేసికొనుటకు అధికారములు గైకొనవచ్చును. అనేక దేశాభివృద్ధిస్కీములను తలపెట్టుచుండుట చేతను రాకపోకల సౌకర్యములను హెచ్చింప నద్దేశించుచుండుట చేతను భారతదేశము రెండు ఇంజనుల రుకాణములను భరింప వీలగునని అనుచున్నారు

స్వ. వి.

ఐర్లండు సరఫరాల రవాణాకు ఆటంకం

డబ్లిన్, ఏప్రిల్ 27:

ఐర్లండుపై బ్రిటిషు ప్రభుత్వం ఒకగట్టి దెబ్బతీసింది. లిస్బన్‌నుండి డబ్లిన్ వెళ్లవలసిన సరఫరా ఓడలకు సముద్రయానానికి బ్రిటన్ అనుమతి ఇవ్వలేదు. అమెరికానుండి గస్లయిలను ఈ ఓడలు లిస్బను (పోర్చుగల్) రేవుకు తెచ్చి అక్కడనుంచి డబ్లిన్, కార్కు (ఐర్లెండులకు) పట్టణాలలోకి సరకులు చేరేటట్లు ఏర్పాటుగా వుంటున్నది. ఈ ఏర్పాటుకు భంగం రావడంచేత వ్యవసాయకదేశమైనప్పటికీ, స్వయంసంపూర్ణం కాదు గనక ఐర్లండు దెబ్బతింటుంది.

వల్సాసుత్తయి జాడతెలిసింది

లండను, ఏప్రిల్ 27:

వల్సాసుత్తయి గ్యాకూర్కు నగరములో ఒక ఆస్పత్రిలో వున్నదని ఒక వార్త తెలిసింది

కావలెను

కాకినాడ పి. ఆర్. సి. స్కూలుకు

ముగ్గురు ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్లు కావలెను. వారు జై. ఎం. సి. ఏ. లోయర్ గ్రేడ్ ట్రేయినింగు అయివుండవలెను. జీతము రు 30–1–40 లు స్కేలుమీద రు 30/- లు యివ్వబడును. దరఖాస్తులు అక్టింగు ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంటుపేర పంపుకొనుడు.

వేలము నోటీసు

శ్రీ రాజా దామెర వెంకట్రామారావు బహద్దరుగారికి కాకినాడ తాలూకా పల్లిపాలెం, కోలంక, కాపులపాలెం, కొరంగిగ్రామములలో వుండుకున్న భూములు ది 15-5-1944 తేదీ వుదయం 10 గంటలు లగాయతు ఇంజరం డిస్ట్రిక్టు బోర్డు బంగాళాలో వేలం వేయబడును. పాడదలచినవారు తర్నీళ్లు యస్జిక్యూటరు శ్రీ రాజా దామెర సుబ్బయ్యమ్మబహద్దరుగారు ఆఫీసు, కాట్రావులపల్లిలోగాని, ఇంజరం గ్రామంలో మా తరఫున ఏజంటుగావుండి పనిచేస్తూవున్న భావరాజు కామరాజుగారి వద్దగాని తెలుసుకొనవచ్చును.

Katravulapalli (via) Peddapuram, E Godavary Dt. 21-4-1944.

ఎస్. నారాయణరావు, Dewan, Jaggampeta Estates

బెంగాల్ నాగపూర్ రైల్వే

కంపెనీ, లిమిటెడ్.,

(ఇంగ్లండులో యిన్‌కార్పొరేటు కాబడినది)

నోటీసు

మెయిలు ట్రెయినులలో ప్రయాణము

మెయిల్ ట్రెయినులలోని ప్రయాణీకుల బుకింగువిషయములో ఈ ట్రెయినులయందు ఖాళీగా వున్న స్థలమునుబట్టి, వాత్తేరువద్ద బుకింగు రెజ్యులేటు చేయుటకుగాను, 1944 మే 1 వ తేదీనుండి వాత్తేరుపై నున్న స్టేషనులకు మెయిలు ట్రెయినులకు విశాఖపట్టణం టౌన్ స్టేషనువద్ద టిక్కెట్లు అమ్మకుండునట్లు నిశ్చయింపబడినది.

ఈ ట్రెయినులలో ఖాళీస్థలము లేదని తెలిసినప్పుడు, మెయిలు ట్రెయినులకు వాత్తేరువద్ద టిక్కెట్ల అమ్మకము నిలిపివేయబడును.

ఎ. ఎం. క్లార్కు,

15-4-44. కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

హిమాలయన్ టూత్ పౌడర్



టూత్ పేస్టువలె బ్రష్‌తో వాడవచ్చును. దీనిలో సీమసున్నం పొడి లేదు. దంతవైద్యులు ఆమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన వగైరాలు పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

యూనివర్సల్ యేజన్సీస్,

4, బందరు వీధి, మద్రాసు.

ఆంధ్రదేశాల్లో అన్నిటిలోను ఏజంట్లు కావలెను.

Sunshine Glaxo

సన్ షైన్ గ్లాక్సో

మీ బిడ్డల రక్షణకు

బిడ్డల ఆహారమను డ్రాక్సోలో రికెట్సు వ్యాధినుండి కాపాడు విటమిన్ 'డి' కలదు. పాలిపోకుండా కాపాడు లోహములుకూడ కలదు. యీ రెంటి గుణాలవల్లనే అదంత ప్రశస్తమైనదిగా పరిగణింపబడింది.

ఏ శీతోష్ణంలో నైనా యెప్పుడు

క్రొత్తగాను భద్రంగాను

దొరుకుంది

మూగులు పాలు త్రాగటం వల్ల వచ్చిన అలర్జీకి పరీక్షలు, రక్తపరీక్షలు, ఫ్లాయిడ్‌నుండి తెప్పించును.

G6

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ శు॥ షష్ఠి 1944 సం॥ ఏప్రిల్ 28 శుక్రవారం

సూ॥ మ రా 11-35 అర్ధ రా 9.49 కర్జ్యం రా 10-32 మొ 12-14 కు.

శు॥ సప్తమి ఏప్రిల్ 29 శనివారం

శ॥ ప రా 12-41 పున ప 11-17 కర్జ్యం సా 7-54 మొ 9-38 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ శు॥ షష్ఠి

శుక్రవారము

అధినివేశ ప్రధానులసభ

రాబోవువారము లండనునందు జరుగనున్న అధినివేశ ప్రధానుల సమావేశము, చాల ముఖ్యమైన దనుటకు సందియము లేదు; అయిదేండ్లుగా ప్రపంచమునంతను కల్లోల మొనర్చుచున్న మహాసంగ్రామము, కొలదికాలములో అంతిమ దశను ప్రవేశింపనున్న దని మిత్రనాయకులు దెలుపుచున్నారు. అది బ్రిటను అమెరికాలు ఐరోపాలో రెండవ రంగమును ప్రారంభించిన పిమ్మటనైన సంభవింప వచ్చును. లేక ఈ లోపుగనైన జరుగ వచ్చును. ఏది యెటులైనను, ఐరోపాలో మాత్రము సంగ్రామ మిక విశేష కాలము సాగనక్కరలేదని తలచువారు మిత్రదేశములలో చాలమంది గలరు. అందుచే నిపుడు, సంగ్రామానంతరము ఐరోపా విభజన సమస్యలును, ప్రపంచ శాంతి రక్షణకు అవసరమగు ఏర్పాటుల గురించియు, మిత్రరాజకీయనాయకు లపుడే దీర్ఘముగను, తీవ్రముగను ఆలోచించుచున్నారు. బ్రిటిషు ప్రభుత్వమును అధినివేశములును గూడ రాబోవు 'శాంతి' సభయందనుసరించు విధానము చాలవరకి సమావేశమున గావించుకొను నిర్ణయములనైననే ఆధారపడియుండును. అందుచే, స్వపరిపాలితములగు అధినివేశములు సంబంధించినంతవరకు, ఈ సంప్రదింపులయం దనల్పమగు యుత్సాహమును గన్పరుచుటయందు ఆశ్చర్యమెద్దియులేదు.

కాని, బ్రిటిషు సామ్రాజ్యము నందలి కాలనీలకును భారతదేశమునకును ఈ సమావేశ మేవిధమగు నుత్సాహమును గల్గింపజాలదు. 'సంగ్రామానంతరము భారతదేశము గూడ అధినివేశములలో చేరవచ్చు' నని, చర్చిలు ఇటీవల పల్కియున్నను, ప్రస్తుత మీ దేశము, పూర్తిగ బ్రిటిషు నిరంకుశాధికారవర్గ పరిపాలనయందున్నది. నూతన రాజ్యాంగ చట్టము ఏడు వత్సరములుగ అమలునందున్నను గూడ, భారత ప్రభుత్వ మింకను బ్రిటిషు ప్రభుత్వము క్రింద నొక 'సబార్డినేటుశాఖ'గనే యున్నది. అధినివేశ ప్రధానుల సభయందు "ఇండియా మంత్రి" ఎమెరీ హాజరగునని చర్చిలు ప్రధాని నెల్లడించెను. వీరికి తోడు సర్. ఫిరోజ్ ఖాన్ నూన్ గారును కాశ్మీర్ మహారాజుగారునుగూడ హాజరగుదురట. వీరిలో ఎమెరీగారు, బ్రిటిషు ప్రభుత్వ మంత్రులలో నొకరు. అతడు బ్రిటిషు ప్రభుత్వమునకు ప్రాతినిధ్యము వహింపగలడుగాని, భారతదేశమునకు ప్రతినిధినని యెటుల చెప్పుకొనగలడో విచిత్రముగనున్నది. ఇక ఫిరోజ్‌ఖాన్ నూన్‌గారు గాని, కాశ్మీరు మహారాజుగాని, ప్రజలచేగాని, సంస్థానాధీశులచేగాని ఎన్నుకొనబడినవారుగారు. భారతప్రజల తరపున మాటలాడుటకు వారికెట్టి అధికారము లేదు. తమ తమ దేశములలో ప్రజాధికారము నందిప్రజల తరపునను ప్రభుత్వము తరపుననుప్రసంగించు సంపూర్ణాధికారము గల అధినివేశముల ప్రధానులెక్కడ, ప్రజాసంపర్కమేమియు లేక, బ్రిటిషు అధికారవర్గపు ఉత్తరువుల శిరసావహింపవలసిన వీరెక్కడ! స్వపరిపాలితజాతుల ప్రతినిధుల మధ్య "తగుదునమ్మ" యని తలయెత్తుకొని వీరెటుల కూర్చొనగలరు! భారతదేశపు హక్కులను, ప్రయోజనములను సంరక్షించుటకు వీరెటుల ప్రయత్నింపగలరు. వీరిని భారతప్రతినిధులనిగాని, భారతదేశ మీ సభయందు పాల్గొనుచున్నదని గాని నుడువుట కంటె కపటనాటక ముండదు.

కాలనీల గురించి చర్చిలు ప్రధాని వాక్యములు మరింత విచిత్రముగ నున్నవి. అధినివేశ సమావేశనిర్ణయములను, ఆయా కాలనీలలోనిశాసనసభలంగీకరించిననే దప్ప, వానిపట్ల నమలు జరుపరాదని మేజరు లియాన్సుగారు సూచింపగా, అట్టి వాగ్దాన మొనర్చుటకు వీలులేదని చర్చిలుగా విరాకరించిరి. దీనినిబట్టి కాలనీల సంప్రదింపకయే, అచటి ప్రజలామోదింపక పోయినను గూడ, ఈసమావేశ నిర్ణయముల వారిపై నమలు జరుపుటకు బ్రిటిషు ప్రభుత్వము యెటుల నిశ్చయించుకొనియున్నదో వెల్లడి గాగలదు. బ్రిటిషు సామ్రాజ్యమున, విస్తీర్ణమునందును జనాభాయందును గూడ, స్వపరిపాలితములగు అధినివేశములకంటె, బ్రిటిషు అధికారవర్గ పరిపాలితమగు భారతదేశమును కాలనీలును అధికము. అట్టి స్థితిలో బ్రిటిషు సామ్రాజ్యమును, స్వపరిపాలిత రాష్ట్రకూటమియనుటకంటె విపరీత ముండదు. ఈ యధినివేశప్రధానుల సమావేశమా తెరను తొలగించి, బ్రిటిషు సామ్రాజ్యతత్వపు నిజస్వరూపమును బయల్పరచుచున్నది.

జిన్నా-పంజాబుప్రధాని

సంభాషణలు భగ్నమైనవా?

లాహోరు, ఏప్రిల్ 26:

జిన్నాగారును- ఖిజర్ హాయత్ ఖానుగారును నేటూరి సమావేశమై ఒకగంటసేపు మాట్లాడిరి. కాచుకొనియున్న పత్రికాప్రతినిధుల ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగ ఉభయులు నిరాకరించిరి. ఈ సమావేశము ఆఖరిదా యని యడుగ జిన్నాగారు మందహాసముచేసి యూరకుండిరి.

జిన్నా కిల్పించుకొనవలసి వచ్చినందుకు కారణము

పంజాబు వ్యవహారములలో జిన్నా జోక్యము కలిగించుకొనవలసి వచ్చుటకు కారణ భూతులైనవారిలో సర్దార్ షౌకత్ హాయత్ ఖాను ముఖ్యుడు. యూనియనిస్టుపార్టీ ముస్లిమ్‌సభ్యులు ముస్లిమ్‌లీగుపక్షీయులుగానుండు విషయమునను, పంజాబు మంత్రివర్గములోనికి సేరుటను మార్చు విషయమునను లీగు అధ్యక్షుడు పంజాబు ప్రధానితో నాల్గుసార్లు మాట్లాడియుండిరి. గత శనివారమీ సంభాషణలు క్లిష్టసూచకముదాల్చెను. సంభాషణలు భగ్నమైనవనియే తెల్పవచ్చునని గత సోమవారము తెలియవచ్చెను.

ఈ సమస్యపై రాజీనామానిచ్చి, తన యనుచరులతో ప్రతిపక్షవర్గములోనికి జన్మ సర్దార్ షౌకత్ హాయత్ ఖాన్ చేరిపోవునని ముస్లిమ్‌లీగు వర్గములవారు ఉన్నారు.

సంభాషణలు భగ్నమైనవనియే చెప్పదగినను ప్రధాని నేటి సాయంకాలము 5 గంటలకు జిన్నాగారిని కలసికొనబోవుచున్నారు. అ. ప్రె.

పి. ఎం. జి. మరణవిచారణ

మిలిటరీ లారీవలన చనిపోయె నని తీర్పు

ఇరువురు డ్రైవరుల అరెస్టు

మదరాసు, ఏప్రిల్ 27:

పోస్టుమాస్టరు జనరలు రహీమాను సాహేబుగారి శవపరీక్ష పంచాయతీ నిన్నను జనరలు ఆస్పత్రియందు ట్రాఫికు పోలీసు ఇన్‌స్పెక్టరు హాలుగారు జరిపిరి. నెం 241544 మిలిటరీ లారీవలన క్రోసివేయబడి చనిపోయెనని, యింకొక మిలిటరీలారీ నెం 136198 మొదటి దానిని దాటివచ్చుటకు ప్రయత్నించుచు ఎదురుగ వస్తున్న ట్రాముతో ఢీకొన్నందున యీ ప్రమాదం జరిగిందని పంచాయతీదారు లందరు ఏకగ్రీవంగా తీర్మానించిరి. పంచాయతీదారులలో ఒక యూరోపియను మిలిటరీ ఉద్యోగి గలడు. అతను మరి ముగ్గురును దాటిరా ప్రయత్నించిన రెండో లారీ డ్రైవరే నిందార్హుడని అభిప్రాయం తెలిపిరి. ఐదోసభ్యుడు యెవ్వరిది నేరం లేదనెను.

12 గురు సాక్షులు విచారించబడిరి. పి. ఎం. జి. కుమారుడు ఎస్. రహీమాను తండ్రిని గుర్తించెను.

పి. ఎం. జి. గారి మోటారు డ్రైవరు, జి. పి. వెంకట్రామనుగారు, పి. ఎం. ఆఫీసు ఎ. ఆర్. పి. డివిజనులు వార్డనుగార్లు సాక్ష్యం తెలిపినప్పుడు డ్రైవరులు సాక్ష్యు మిచ్చిరి.

డ్రైవరు సాక్ష్యం

మొదటిలారీడ్రైవరు సిపాయి జాను మహమ్మదు, తాను ఉత్తరంనుండి దక్షిణానికి వస్తుండగా ఒక ఎద్దుబండి దారికడ్డంగా వచ్చిం దనియు, అందుకు లారీ నిలిపి, బండి పోగానే తిరిగి లారీ సాగనిచ్చితి ననెను. ట్రాము యెదురుగా 30 అ. దూరంలో వస్తూవుండెను. వెనకనుండి ఒక మిలిటరీలారీ వస్తూ తనను దాటుటకు ప్రయత్నించి, చాలదూరంగా పోయి ట్రామును తగిలెను. అందువలన అది ఎడమకు మరలి తన లారీని కొట్టెను. అందుచే తన చక్రం పట్టుతదలి, లారీపోయి ఎడమవైపునున్న మోటారుకారును త్రోసెను. అంతట తాను లారీని నిలిపి దిగి చూచుసరికి యిరువురును పడియున్నారనెను. బ్రేకులు వేసితివా యని అడుగ వేసిన లాభం లేకుండెననెను. రెండో లారీ తన దాని తోతనులగనే నిలిచిపోయెను. అందునుండి ఒక జవాను వచ్చి, తన బండిలోని గాయపడిన వారిని మిలిటరీ ఆస్పత్రికి తీసుకపోగలవా యని అడిగెను. అతని మరి నల్గురును తన లారీలో తీసుకపోకూడా వుండగ త్రోవలో ఒకడు చనిపోయె నని తెలిపెను. తిరిగి హూటురోడుకి వచ్చి పోలీసుకి రిపోర్టు చేసితి ననెను.

ఎం. ఎం. పటేలు రెండోలారీ డ్రైవరు తానారోజున మూడుసార్లు తిరిగి, నాల్గోసారి వస్తున్నపుడు యీ ప్రమాదు సంభవించె ననెను. తనకు ముందున్న లారీ గభీమనినిలిచిపోగా, తాను కుడివైపునకు తిరిగే సరికి ట్రాము ఢీకొనెను. అంతట నడిపే చక్రం వశంతప్పెను. తరువాత నేమి జరిగెనో తెలియదు. తన లారీ యింకో లారీతో ఢీకొన్న విషయంకూడ అతనికి తెలియదు. తనబండిలో కొందరు గాయపడిరి. బండిముందరభాగం చెడెను. రెండోలారీ తనవెనక కొంతదూరంలో నుండెను. నేలపై యిరువురు పడియున్న వారనుపడిరి. కొంతసేపటికి చెడిపోయిన తనమోటారును ఆ చోటునుండి తీసివేసిరి.

రెండో లారీలో ప్రయాణం చేస్తున్న కార్పొరలు ప్రసాదు సాక్ష్యం తెల్పుచు తన బండిలో ప్రయాణంచేయుచున్న వారిలో ఒకడు (శామన్న) చనిపోయినట్లు మిలిటరీ వైద్యుడు తెలిపె ననెను.

(87) ట్రాము డ్రైవరు బాలకృష్ణను సాక్ష్యంలో తాను ట్రాముని 5 మైళ్ల వడిలో నడుపుచుండగ ఒక మిలిటరీ లారీవచ్చి ఢీకొనెను. బ్రేకువేసి నిలిపేలోపున అది వచ్చిపడెను. తనకు గాయములు, తెలివి తప్పిపోయింది. ప్రమాదం గూర్చి ఏమీ తెలియదనెను. పబ్లిక్ ఇన్‌స్పెక్టరు తిమ్సు, ట్రాఫికు కనిస్టేబు రత్నం గార్లు కూడ సాక్ష్యం తెలిపిరి.

సిపాయి శర్మ శవపరీక్ష నేడుజరుగును.

పంచాయతీ పూర్తి అయినాక రహీమాను పి. ఎం. జి. గారి శవమును బంధువులకిచ్చిరి. దానిని ఇంటికి(నంగంబాకం) తీసుకపోయి లిగి పి. ఎం. జి. ఆఫీసు వద్దకు లెచ్చి, అక్కడనుండి పెద్ద ఊరేగింపుతో క్రిస్టియను పెద్దలు తీసుకవెళ్లగా పోయి ప్రార్థనానంతరం పుతాచ్చిపెట్టిరి. అనేకమంది ఉద్యోగులు పెద్దలువారింటికిబోయి పరామర్శచేసివచ్చిరి. నిన్న మధ్యాహ్నం పి. ఎం. జి. ఆఫీసు మూయబడెను.

మిలిటరీ లారీల డ్రైవరులు యిద్దరును అరెస్టు చేయబడిరి.

డ్రైవరు దేతప్పు

మూటురోడు మోటారు ప్రమాదమునందు మరణించిన నిసాయి రామన్న శవపరీక్ష పంచాయతీ నేడు జరిగెను. అతడు చెంగుపూరు చేరువ మునిరెడ్డిపాలెం నివాసి విమానదళమునకు చెందిన 19 సం॥ యువకుడు అతను కూర్చున్న లారీడ్రైవరికి ఎదురు మార్గం సరిలేదని తెలిసికోకుండ నడిపిబారీని ట్రామువో ఢీకొట్టించినందున, రామన్న గాయపడి మరణించెననియు, డ్రైవరిదే తప్పనియు తీర్పు చెప్పబడెను.

అధినివేశ ప్రధానుల సమావేశం

భారత ప్రతినిధులు

లండను, ఏప్రిల్ 26:

లండనులో జరుగనున్న అధినివేశ రాజ్యప్రధానుల సమావేశానికి ఇండియా మంత్రి ఎల్. ఎస్. ఎమెరీతోపాటు సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు, కాశ్మీరమహారాజాగారు కూడా హాజరవుతారని కామన్సుసభలో ప్రధాని చర్చిల్ తెలియజేశాడు.

లండనులో జరుగనున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో ఐర్లాండుకు ప్రాతినిధ్యం వుండ దని లండనులో అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

భారతసమస్య: బ్రిటిష్ ప్రజాభిప్రాయం

కలకత్తా, ఏప్రిలు 26:

కేంద్రశాసనసభ్యుడు పి. జి. గ్రిఫిత్స్ ఇక్కడ మహాబోధి సంఘ భవనంలో నిన్న రాత్రి బహిరంగసమావేశంలో ఉపన్యసిస్తూ నేటి భారతదేశం పట్ల బ్రిటిషువైఖరి ఏ విధంగా వున్నదీ తెలియజేశాడు. బెంగాల్ "సేవనల్ వార్ ఫ్రంట్" వారి యాజమాన్యంకింద ఈ సభ జరిగింది. సర్ రసామాన్ గారు అధ్యక్షత వహించారు.

బ్రిటిషు అధికారులు రాజకీయవేత్తలు, వ్యాపారస్థులు తదితరులు 1942 లో జరిగిన క్రిప్స్ ప్రతిపాదనలకు అనుగుణంగా భారతదేశం రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుని, సంపూర్ణ స్వపరిపాలనను పొందుచుందనే విశ్వసిస్తున్నట్లు గ్రిఫిత్స్ తెలియజేశాడు. భారతదేశంపట్ల బ్రిటిషు ప్రజాభిప్రాయం ఈ విధంగా వున్నదని గ్రిఫిత్స్ చెప్పాడు.

దూది కొనుగోలుకై నిపుణుల నియోగం

కరాచీ, ఏప్రిల్ 27:

దూదిని మార్కెట్‌లో కొనడానికై 8 మంది నిపుణులుగల ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ఈసంఘం దూదిలోగల అనేక రకములను ప్రత్యేకించి, ఒక్కొక్కరకం గుణగణాలను పరిశీలిస్తుంది.

దూదివర్తకుల విజ్ఞప్తిమేరకు ప్రభుత్వం ఈ సంఘాన్ని నియమించింది.

"కెయిరో"పై గుండ్లవర్షం

ఇటలీరంగంలో సంచలనం

లండను, ఏప్రిల్ 26:

ఆంటియో తీరంలో కరాసో కత్యులో అమెరికన్ దళముల స్థావరములు మరింత సుభద్రమైనవని తెలుస్తున్నది. ఈ దళములు శత్రుస్థావరములపై జరిపిన దాడుల ఫలితంగా 50 మందిని ఖయిదీలుగా పట్టుకున్నవి.

కాసినోలో ఒకఇటికద్ద ఉభయ పక్షములకు చాల తీవ్ర సంఘర్షణలు జరిగినవి. నగరంలో ఒకచోట మిత్రబల విమానాల విధ్వంసక చర్యల ఫలితంగా కొన్నిమందు గుండుగిడ్డంగులలో నిప్పంటుకున్నది.

ఇటలీరంగంలో మధ్యమ కత్యులోగల పర్వతప్రదేశద్వ ఉభయపక్షములు ఫిరంగులతో ద్వంద్వయుద్ధం సాగించినవి. కెయిరో అనే పట్టణంపై గుండ్లు విశేషంగా పడినవి.

ఇటలీరాజు పదవీ విరమణ

మిత్రరాజ్యాల హర్షం

లండన్, ఏప్రిల్ 26:

అంబర్టో రాకుమారుడికి పట్టంగట్టి తాను రాజకీయాలనుంచి విరమించడానికి ఇటలీరాజు విక్టర్ ఇమాన్యూల్ నిర్ణయించుకున్నందున మిత్రరాజ్యాలన్నీ హర్షిస్తున్నవని బ్రిటిషు విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ కామన్సుసభలో ప్రకటించాడు.

క్రొత్త ఉద్యోగుల నియామకం

ఢిల్లీ, ఏప్రిలు 27.

మదరాసు పోస్టుమాస్టరు జనరలుగా కె. ఎస్. మెప్పర్డుగారు, నాగపూరు నియమింపబడిరి. వారు వచ్చేవారం చార్జి పుచ్చుకొనువరకు ది. భీమరావు, డిప్టి పోస్టుమాస్టరుజనరలు పనిచేయుదురు.

వాసునాయకుగారి సెలవులో ఎస్. ఎస్. మూర్తిరావుగారు టెలిగ్రాఫసు డైరక్టరుగ పనిచేయుదురు. (స్వ. వి.)

పంజాబు మంత్రి తొలగింపుకు కారణము

శ్రీ విద్యాశాఖాధికారి బర్తర్ఫు

లాహోరు, ఏప్రిలు 26:

సర్దార్ షౌకత్ హాయత్ ఖానుగారు మంత్రిగా తమ బాధ్యతలను నిర్వహించుటలో తీవ్రమైన అన్యాయము చేసినారు. గనుక గవర్నరు ఆయనను బర్తర్ఫు చేయవలసివచ్చెనని అధికార ప్రకటన తెలిపియుండెను. ఈ 'తీవ్రమైన అన్యాయము' లాహోరు కార్పొరేషను విద్యాశాఖ కేడీ సూపరింటెండెంటును శ్రీమతి దుర్గాదాసు పతికి సంబంధించి యున్నదని తెలియుచున్నది. ఆమెను బర్తర్ఫు చేయవలసినదిగా యిటీవల పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి ఉత్తరువులు జారీచేసియుండెను.

గ్రీక్ సైన్యంలో అశాంతపరిస్థితి

సర్దుమణిగిందని చర్చిల్ ప్రకటన

లండన్, ఏప్రిల్ 26:

బ్రిటిష్ ప్రధాని చర్చిల్ కామన్సు సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఇలా తెలియజేశాడు:

"గ్రీక్ సైన్యంలో, నావికాదళాలలో ఇటీవల చెలరేగిన అశాంత పరిస్థితులు దాదాపు పూర్తిగా సర్దుమణిగినవి. ఈ శోచనీయ సంఘటనకు కారణభూతులైనవారిపై ఏచర్యలు తీసుకోవాలనే విషయాన్ని గ్రీక్ ప్రభుత్వం నిర్ణయించాలి. ఒక బ్రిటిషు ఆఫీసర్ మరణించాడు. ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాన్ని స్థాపించడానికి గ్రీస్ రాజు నిశ్చయించుకున్నాడు. శత్రువుతో సహకారం జరిపిన వర్గాలవారికిమాత్రం ఈ ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వుండదు. గ్రీక్ రాజు నిర్ణయాన్ని బ్రిటిషుప్రభుత్వం బలపరుస్తుంది."

హాలెండియాలో ముప్పేట ముట్టడి

లండను, ఏప్రిలు 26:

నైరృతి పసిఫిక్‌లో న్యూగినీ ఈశాన్యాన హాలెండియాలోని విమానాశ్రయాలపై మిత్రబలముల ముప్పేట ముట్టడి సంతృప్తికరంగా సాగుతున్నదనీ, వాటి పతనం ఆసన్నమైనదనీ జనరలు మెక్‌ఆర్థర్ కార్యాలయంనుంచి ప్రకటించారు. వెటేప్ ప్రాంతంలోని శత్రుదళములు అడవుల మయమైన కొండలలోకి వెళ్లినవి.

మదాంగ్ సమీపంలోకి దాదాపు 4 మైళ్లలోకి ఆస్ట్రేలియను దళములు కొన్ని వచ్చి చేరివున్నవని తెలుస్తున్నది. మదాంగ్ ఒకప్పుడు జపానుకు చాల ముఖ్యమైన ఆశ్రయం దీని చుట్టూ వుండే ప్రదేశాన్ని పట్టుకుని మిత్రబలములు దీనిని ఇతర శత్రుస్థావరములనుండి వేరుపరచినవి. దీనికి చాలా ఉత్తరాన వెవాక్ ఊనికి

అమోనియా సల్ఫేటు ఫాక్టరీ

విశాఖజిల్లాలో స్థాపించబడును

మదరాసు, ఏప్రిల్ 26:

29 వ తేదీన ఢిల్లీలో జరుగు రసాయనపు ఎరువులగూర్చిన సభకు శ్రీ సాంబిరామమూర్తి అడ్వైజరుగారు నేడు సాయంకాలం వెడలుచున్నారు. ఆసభా ఫలితంగా ఇండియా ప్రభుత్వంవారు మదరాసురాష్ట్రంలో ఒక అమోనియం సల్ఫేటు ఫాక్టరీ నిర్మించుటకు యంత్రసామగ్రిని సప్లయి చేయగల్గినచో, అది మాచఖండు హైడ్రోఎలక్ట్రిక్ స్కీమునుండి వచ్చు విద్యుచ్ఛక్తితో నడిపించుటకు వీలుగా నుండునట్లు, విశాఖజిల్లాయందుగాని దానికి చేరువగగాని, ఆ ఫాక్టరీని స్థాపించుటకు ప్రభుత్వమువారు ఒకస్కీము తయారుచేసిరి. మాచిఖండు విద్యుచ్ఛక్తి యింకను 4 సెండ్లలో పునరావేరదు. అమోనియం సల్ఫేటు ఫాక్టరీ రెండేండ్లలో స్థాపించుటకు కేంద్ర ప్రభుత్వంవారు భరిస్తా యిస్తున్నారు. కనుక యీ ఫాక్టరీ రెండేండ్లవరకు జాప్యంలో నడపబడును.

చెన్నరాష్ట్రమునకు సాలీనా రూ 33000 టన్నుల రసాయన ఎరువులు దిగుమతి అగుచుండేవి. ఇపుడు రెండులీజు దేశాలు ప్రకారం 7000 టన్నులు మాత్రం దిగుమతి అగుచున్నది. 100,000 టన్నులు ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగ సరిపోవును. ఇంకు స్వంతంగా తయారుచేసుకోగల్గింది కాక మిగిలింది దిగుమతి చేసుకోవలసి యుండును.

కటకము, ఏప్రిలు 25:

సమాజ్ వివాహ పండగ్రహణున మాజీ మంత్రి శ్రీ నిత్యానంద కనుంగోగారిని 15 నోజుల పెరోలుపై నిన్న విడుదలచేసిరి. కనుంగోగారు కటకములో నుండురని తెలియుచున్నది. (అ. ప్రె.)

స్థానిక వార్తలు

కార్పొరేషను ఎన్నిక

మదరాసు, ఏప్రిల్ 27:

మదరాసు కార్పొరేషనుకి చాకలిపేట డివిజను ఉప ఎన్నికయందు, ఎన్. తిరుపతకడం నాయకరు (కాంగ్రెసు) జి. రోరస్వామి, ఎస్. వి. సుబ్బయ్యనాడరు, పి. ఎస్. మదురైగార్లు నల్గురు నామినేషను పేపర్లు నిన్నను దాఖలుచేసిరి.

షియాలీ సబుడివిజనులో 1, 3, 4 వుద్దాయిలను ఎస్. రామరత్నం, కిట్టు, మేషు అనువారలను హైకోర్టు జ్యా॥ తప్పుస్వామయ్యరుగారు నేడు జామీనుపై విడుదలచేసిరి.

చేనేతకు సహాయం

మదరాసు ప్రభుత్వం వారు చేనేత స్టాండర్డు వస్త్రాల స్కీము నిలిపి వేసినను, చేమన్నగుల పరిశ్రమకు సహాయంచేయుట నిలిపివేయబడదని ప్రకటించుచున్నారు. స్టాండర్డు వస్త్రాలు నేసే మగ్గాలు యిపుడు యింకను లాభకరమగు బట్టలనేతకు గడంగుచున్నవని తెలిపిరి.

మేలో కట్టెల పూర్తి రేషనింగు

మదరాసులో యిపుడు 8000 టన్నుల కర్ర నిలువ చేయబడినది. కనుక మేలో త్వరలో కట్టెల రేషనులు పూర్తిగ యివ్వబడును.

వస్త్ర విక్రయం లైసెన్సు రద్దు

మదరాసు వస్త్ర విక్రయపు లైసెన్సు చట్టము (1937) ను రద్దుచేయు చట్టమునకు మదరాసు గవర్నరుగారు అనుమతించిరి. ఈ చట్టం అమలు జరుపుటకయే ఖర్చులకుతగినదరబడి లేదనికారణం తెలిపిరి.

క్లాతుబ్రోకరుల లైసెన్సు

వస్త్రాలు లేక నూలు వ్యాపారం విషయంలో రూ 3/- లైసెన్సు రుసుము చెల్లించనివా రెవ్వరును బ్రోకరులుగ పని చేయరాదని ప్రభుత్వంవారు ప్రకటించిరి. లైసెన్సు రాష్ట్రీయ టెక్స్టయిలు కమిషనరువద్ద పొందవలెను.

బొంబాయి ధరలు

బొంబాయి, ఏప్రిల్ 27:—

జరిగిన ప్రత్తి	నిన్నటి ముందుంత్రం	నేటి మధ్యాహ్నం
మే	427-8	424-4
జూలై	439-12	437-0
సెప్టెంబరు	447-8	445-0
డెండి హోజరు	141-8	148-0
" వెలిల్మెంటుబటువాడా	140-0	139-4
లంగారు హోజరు	76-12	76-11
" వెలిల్మెంటుబటువాడా	76-12	76-11
బనరసు	52-12	52-12

కొహిమా యుద్ధము

1 వ తేదీ తరువాయి

కొన్ని మిలిటరీ ఆసుపత్రులు డిపోలు మాత్రమే వుండేవి.

ఇంఫాల్ మైదానానికి వుత్తరంగా మాపాల్ కొండను మన సేనలు కట్టుకొన్నాయి. శత్రు నష్టాలు తీవ్రమైనవి. చాలా సరంజామా పట్టుపడింది. ఉఖ్రుల్‌లోకూడ్డున మన పురోగమనం సాగుతూనేవుంది. శత్రు ప్రతిఘటన మొండిగావున్నా ఉత్తరబర్మాలో చైనా సేనలు పరిమితంగానే పోరాడినవి. ఇంకొంగటాంగ్ నైరృతిగ ఒక కొండను పట్టుకొన్నాయి. మోగాంగ్ నదికి పశ్చిమంగా జరిగిన పోరులో రెండు సహస్రాలైనా శత్రువులు మడిసియుంటారు. నరాంగ్ ముఖంగా మన పురోగమనం సాగుతోంది. టియాంజపు ప్రాంతాన గూడా పురోగమనం సాధ్యపడుతోంది. బుతిడాంగ్ ప్రాంతాన శత్రు సంహారమవుతూంది. ఆరఖాన్ రంగాన శత్రువేర తీవ్ర నష్టాలకు గురి అయింది. కలడాన్ రంగంలో మనంపైన వున్న ఒకకొండను శత్రువు నిష్కష్టపెట్టి మంటల లేపుసవచ్చాడుగాని దేవుడుదయవల్ల పెనుగాలి వచ్చి మంటలు వానివైపే వ్యాపించి వాణ్ణే కాల్చుతున్నాయి, అని ఆగ్నేయ ఆసియాకమాండు ప్రకటన విదితం చేస్తోంది.

ఒకవారంరోజులుగ ప్రతిరాత్రీ శత్రు పదాతిదళం తెగించి వచ్చి వేధించి చంపుతున్నది. మిట్కినా నైరృతిన మన కలయంలోకి రావటం - మిడతల దండ్లలాగా మన మంటల పాల్పడడం — ఇదేకథగా వుంది. మనసేనను తుడిచిపెట్టెయ్యాలని శత్రువు పట్టుపట్టాడు. అందువల్ల 6 వారాలుగ కనీవినీ యెరుగని యుద్ధం చెలరేగింది. ఒకసారి మన శ్రేణుల భగ్నంచేసుకొని గూడా వచ్చాడు. కాని మన ప్రతాపానికి నిలవగలడా, తగ్గి వెనక్కువల్లి తీరాడు. వెయ్యిమంది నిమృత్యుముఖాన పడద్రోశాడు. ఇట్టి కీలక సంగ్రామంలో మన చిండిట్లు చాలా మంది నష్టపోయారంటే ఆశ్చర్యంలేదు. వారి పని చిత్రమైనదే అయిందిగా అని హాంప్రీస్ అ. ప్రె. విలేఖరి వ్రాస్తున్నాడు.

మోల్మెన్‌పై 28 వ తేదీ రాత్రి మిత్ర విమానాలు ప్రచండంగా దాడిచేసినవి. శత్రువు మానాన్ని శతఘ్నులగూడా భోరుగానేనము. మన విమానాలు దిగే సమయానికి పెద్దవర్షం కురిసి విమానాశ్రయమంతా జలమయమైపోయింది. గతనాల్గు న

దగ్గును వుపేక్షచేస్తే ప్రమాదకరం. దగ్గు మొదట పెద్దదంతోనే, టసనాల్‌తో చికిత్సప్రారంభించుము. ఇదే తెలివిగల పని. దగ్గువచ్చిన తక్షణమే యేం చేయాలని సందేహింప నక్కర లేదు.

దానికి జవాబు

టసనాల్

మార్టిన్ అండ్ హారిస్ లిమిటెడ్., కలకత్తా.



దర్లిపు లెస్లి అండ్ కో. (పంజాబ్) లిమిటెడ్.
గ్రాండ్ ట్రంకురోడ్, లాహోరు.
క్లయివ్‌స్ట్రీట్, కలకత్తా, ఫోర్టు, బొంబాయి.

బిడ్డతన
స్నేహితుడైన ఉడ్
వర్డన్ గ్రైప్ వాటరును
తానుగా తెలుసుకొను
బున్నది

WOODWARD'S
GRIPE WATER
keeps baby well

I-WW110-111 TEL
W. WOODWARD LTD. LONDON. ENGLAND.

రాష్ట్ర వార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

వరంగల్ (నైజాం)

తారణ సం. చైత్ర బ. 10 మంగళవారం రామలింగేశ్వరాలయములో శ్రీ జొన్నల గడ్డ సత్యనారాయణమూర్తి, గీర్వాణభాషావశ్యకతను గురించి ఉపన్యసించిరి.

తాడిపత్రి

ఏప్రిల్ 22:—తాడిపత్రి శేషాద్రప్ప ఎలిమెంటరీ పాఠశాల వార్షికోత్సవము 20వ తేదిన జరిగినది. బాలురు కొన్ని నాటకములలోని ఘట్టములను ప్రదర్శించిరి. కె. వెంకటాచారి, పి. సుబ్బారావు, కె. నాగేశముగార్లు ఉపన్యసించిరి విద్యార్థులకు బహుమతు లిత్తబడెను.

బారువ

20వ తేదీన విశాఖపట్టనం కలెక్టరు హెచ్. హెచ్. కార్లట్టను ఐ.సి.యస్. బారువ విచ్చేసిరి. బర్మా కౌందిశీకరక్షణ సంఘ కార్యదర్శిగారగు శ్రీ యల్. యస్. పాణిగ్రాహిగారు కమిటీని వేదికను సమర్పించిరి. కౌందిశీకులకు ప్రభుత్వసహాయము అన్నివిధముల లభించునట్లు చూచెదమని ప్రత్యుత్తర మిచ్చిరి.

మండపేట

ఏప్రిల్ 25: స్థానిక బట్టల వర్తకులు "మండపేట బట్టల వర్తకుల సంఘం" గా ఒక సంఘాన్ని ఏర్పరచుకొన్నారు. శ్రీ గుత్తి చిట్టిరత్నంగారిని అధ్యక్షులుగను శ్రీ మాసెం పట్టియ్యగారిని కార్యదర్శిగను, శ్రీబోడా సీతారామయ్యగారిని కోశాధికారిగను, శ్రీ దినవహి శ్రీరామారావు, శ్రీ మంగిపూడి శ్రీరామమూర్తిగార్లను కార్యవర్గసభ్యులుగను ఎన్నుకొన్నారు.

చిత్తూరు

ఏప్రిల్, 22: బంగారి జమీందారు మిడిల్ స్కూల్ 47వ వార్షికోత్సవమీదినమున చిత్తూరు కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ విశ్వనాథం శెట్టిగారి యాజమాన్యక్రింద జరిగినది. హెడ్‌మాస్టరు శ్రీ నారాయణయ్యగారు వార్షిక నివేదికను చదివిరి.

పిమ్మట, శ్రీ ఆర్. శ్రీనివాసరావు అడ్వొకేటుగారి సతీమణి శ్రీమతి రత్నాబాయమ్మ ఎమ్. ఏ. గారు బాలికాబాలురకు బహుమతుల పంచిపెట్టిరి. (స్వ వి.)

ఏల్పూరు

ఏప్రిల్ 22:—నర్సరావుపేట తాలూకా ఆరవ గ్రంథాలయ మహాసభ ఏల్పూరు గ్రామంలో 20వ తేదీన శ్రీరామకవి గ్రంథాలయ ప్రాంగణమున శ్రీపాటిబండ మాధవశర్మ ఎం. ఏ గారి అధ్యక్షతక్రింద జరిగినది. ఆంధ్ర యూనివర్సిటీ లైబ్రేరియన్, శ్రీ పి. కొండారెడ్డిగారు ప్రారంభోపన్యాసము గావించిరి. శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావుగారు అధ్యక్షులుగాను శ్రీ గుంటుపల్లి వెంకటేశ్వరరావుగారు ఉపాధ్యక్షులుగాను, కనుపర్తి రామకృష్ణశర్మ కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి.

తిరుత్తని

ఏప్రిల్ 23:—శ్రీ కాంచీపుర కామకోటి పీఠాధిపతులను జగద్గురు శంకరాచార్యులు నిన్న విచ్చేసిరి. శ్రీభవానీశంకరరావు ప్రభృతులు శ్రీశంకరాచార్యులుగారికి, భిక్షులు, పాదకానుకల రూపమున ఆరువందల రూప్యములను సమర్పించిరి. నిన్నటి రాత్రి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారిని సేవించి మిన్నలు, గ్రామమునకు పోయిరి.

శ్రీరామనవమి మహోత్సవములో శ్రీ మునిరత్నం, కృష్ణమసెట్టిగారలు వేలకొలదిగ అన్నదానము చేసిరి.

కష్టాలకు—కిరోసిన్ నూనెకు ప్రజలు నానా విధముల శ్రమపడుచున్నారు.

కీ॥శే॥ జన్ను గోవింద రాజులుగారు

బందరు, ఏప్రిల్ 23:

బందరులోని ఇంపీరియల్ మోటారు సర్వీసు యజమానియు, దాతృత్వము, దైవభక్తి, పండితపక్షపాతి, తెలుగు సారస్వత అభిమాని, గౌతమలస్థుడు శ్రీ జన్ను గోవింద రాజులుగారు వారి 36వ ఏట నిన్న సాయంకాలము మరణించిరి. స్వ. వి.

కోడూరు పోలీసు "హింస" కేసు

కడప, ఏప్రిల్ 23:

పై కేసు విచారణ మరల నిన్న ఈ దినము కడపజిల్లా మేజస్ట్రేటుగారైన శ్రీ యస్. కె చెట్టూరు ఐ. సి. యస్. గారి ఎదుట విచారణజరిగెను. హత్యగావింపబడిన యానాది రాముని మామ చిన్న వెంకటసుబ్బడు ప్రాసిక్యూషన్ పక్షమున 5 వ సాక్షిగా విచారింపబడెను. అతను తన అల్లుడైన రాముని, కోడూరు హోటలు దగ్గర ఈకోర్టులో హాజరై యుండు పోలీసు వారిమధ్యలో ఉండగా తాను చూచితినని యూ; కోర్టులో ముద్దాయిలుగా ఉండు పోలీసువారే కాక, యానాదిపల్లి నాగయ్యయున్న, మరియొక కోమటిశ్రేష్ఠియున్న నరసింహులు, పోలుగాడున్న అచ్చటనే యుండిరనియూ, పోలీసువారు తన్నుకూడ పోలీసుస్టేషనుకు రమ్మని అచ్చటినుండి, అందరూ పోలీసుస్టేషనుకు వెళ్లిరనియూ, పోలీసుస్టేషనులో మూడవ ముద్దాయి యున్న నాలవ ముద్దాయి అయిన నాగయ్యయున్న తన అల్లుని బ్రేళ్లపై కట్టెలతో కొట్టిరనియూ, తన్నుకూడ పోలీసువారు బెదరించిరనియూ, పోలుగాణ్ణి, నరసింహులను పోలీసువారు వదలి వారి స్త్రీలతో కూడ యల్లాలవారి కండ్రిక దగ్గర హాజరుపెట్టమని ఫనదిలి వేసిరనియూ, తరువాత రాజుపల్లెలో ఉండు తన ఇంటికి పోలీసువారు వచ్చి ఇల్లు జప్తిచేసిరనియు, అటుపిమ్మట 4 వ ప్రాసిక్యూషను సాక్షి అయిన గంగి చెప్పిన వృత్తాంతమంతయూ స్థిరపరచెను. ఆ మరుగోజు ఉదయము 2, 3 ముద్దాయిలయిన వి. రాజయ్య, సుబేదారు హలూనేను అనువారలు వచ్చి తన అల్లుడు సంకెళ్లతోనే పరుగెత్తిపోయె ననియూ, అతనిని వెదకి హాజరుపెట్టవలసిన భారము తనపై ఉన్నదనియు, అందులకు తాను తన అశక్తతను వెలిబుచ్చెననియు 3 వ రోజున తన అల్లునిశవము బావిలో తేలి, శవపంచాయితీ చేసిన పిదప తనయొక్క చేతిబొటనవ్రేలిని ఏకో ఒక రిపోర్టులో పోలీసులు తీసుకొని తన్ను పంపివేసిరనియు చెప్పెను.

పిదప యానాది సుబ్బి అనగా చనిపోయిన రాముని అత్త ప్రాసిక్యూషను పక్షమున 6 వ సాక్షిగా విచారింపబడెను. 7 వ సాక్షిగా విచారింపబడిన బత్తల రామయ్య తాను రామునిహత్యకు సంబంధించిన విషయములు అడ్జీ మూలకముగా వ్రాయించి జిల్లా మేజస్ట్రేటుగారికి, స్వయముగా ఇవ్వమని చెప్పినటుల సాక్ష్యము చెప్పెను.

పిదప మంగమ్మ, రామరాజు, పి. వెంకటసుబ్బయ్య, పి. గోపాలరెడ్డి, యన్. చెంగయ్య, జెట్టి, ఎఱయ్య, జెట్టి - చిన్న వెంకటసుబ్బడు వీరలను ప్రాసిక్యూషను పక్షమున సాక్షులుగా విచారించినపిదప మేనెల 10 వ తేదీ, ఈ కేసు మరల వాయిదా వేయబడెను.

శ్రీ. టి యం. శేషాద్రి. పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు ఈ కేసులో ప్రాసిక్యూషను జరిపిరి.

శ్రీయుతులు కే. యం. దొరస్వామి అయ్యంగారు, బి. విశ్వనాథయ్యగారు ముద్దాయిల పక్షమున హాజరైరి.

నూలుధర తగ్గించాలి

రేపల్లె తాలూకా చేనేత పారిశ్రామికుల కోరిక

రేపల్లె, ఏప్రిల్ 23: ఇచ్చట నుండి 8 మైళ్లు దూరమునన్నున్న అచ్యుతరపురములో నిన్నటిదినమున రేపల్లె తాలూకా చేనేత పారిశ్రామికుల సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము శ్రీ కవుతరపు వెంకటరామమూర్తిగారి అధ్యక్షతను సమావేశమైనది.

1. శ్రీయుతి కస్తూరిబాయి గాంధి, శ్రీ వేనువరపు రామదాసుపంతులు, శ్రీ విజయరాఘవాచార్యులుగార్ల అకాలమరణమునకు విచారము వెలిబుచ్చిరి.

ప్యాక్టరీపైయింపెంగు కమిటీవారి రిపోర్టును, వారి సిఫారసుల ననుసరించి చేనేతపరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వమువారు తీసుకొనదలచిన చర్యలను వెంటనే బహిరంగపరచవలెననియు, నూలు, రంగుల దొంగమార్కెటును అరికట్టి చేనేత పారిశ్రామికులకు నిర్ణీతపు ధరలకు నూలు, రంగులను అందజేయవలెననియు సంఘమువారు కోరిరి.

ప్రభుత్వమువారు వెంటనే నూలుధరలు తగ్గించాలని యీ సంఘమువారు ప్రభుత్వంవారిని కోరిరి.

సాయంత్రము శ్రీ కొంకు నాగయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది. సభలో రేపల్లె తాలూకా చేనేత పారిశ్రామికుల సంఘ కార్యదర్శిగారైన శ్రీ దీని భాస్కరాబుషిగారు ఉపన్యసించిరి.

కవుతరపు సుబ్రహ్మణ్యం, జొన్నాడుల చలపతిరావు, ఆకురాతి జంకటరత్నం, పాలేటి వెంకటేశ్వర్లు, బట్టు వెంకటరామయ్యగార్లు ప్రస్తుత పరిస్థితులను గురించి మాట్లాడిరి.

నెల్లూరుకు కపర్దిగారి రాక

రాజకీయములనుగురించి ప్రసంగం

నెల్లూరు, ఏప్రిల్ 25:

అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శులైన బి. జి. కపర్దిగారు నిన్నవచ్చిరి. శ్రీ కపర్దిగారికి నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్‌లో స్వాగతమిచ్చిరి. నిన్న సాయంకాలము పురమందిరమున తూములూరు వెంకట శివరామయ్యగారి అధ్యక్షతక్రింద సభ జరిగినది. ఆ సందర్భమున నెల్లూరు హిందూమహాసభ తరపునను, హిందూస్టూడెంట్సు ఫెడరేషన్ తరపునను, ఓరుగంటి వెంకటేశ్వరశర్మ విద్యార్థి సమాజము తరపునను స్వాగత పత్రములు చదువబడెను.

శ్రీ కపర్దిగారు మాట్లాడుచు ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనకు ఏపార్టీది పూచీ అయినా హిందూమహాసభవారి పూచీ లేదు. కాంగ్రెసు స్థానము శాక్రమించుటకు హిందూ మహాసభ పూనుకొనుటలేదు. వారి ప్రయత్నాన్ని పూర్తిచేయడానికి మహాసభ పూనుకొన్నది. ఇంతవఱకు ముసల్మానులకు ఒకటి తర్వాత ఒకటిగా మనసోదరులనియెడి అభిప్రాయముతో ఎన్నియో హక్కులను యిచ్చినాము. తత్ఫలితముగా వారిప్పుడు తాము హిందూదేశీయులని అనుకొనకుండుటేకాక తాము వేరే జాతీయులని అనుచున్నారు. మొట్టమొదట గాంధీగారు హిందూ స్వాతంత్ర్యానికి పూర్వం హిందూ మహ్మదీయైక్యత ఏర్పడవలెననన్నారు. రాజకోట విషయానంతరము మొట్టమొదట స్వాతంత్ర్యం వస్తేనే కాని హిందూ మహ్మదీయైక్యత కుదురదన్నారు. బొంబే కాంగ్రెస్ సమావేశములో మహాత్మాగాంధీగారిని శ్రీ కపర్దిగారు స్వరాజ్ అంటే మీ అభిప్రాయమేమనగా వారు స్వరాజ్ అంటే బాధలను సహించు శక్తియే అన్నారు. ఇంగ్లాండు ఇంగ్లీషువారికే కాక్లో, స్పెయిన్ స్పానిష్ వారికే కాక్లో, అమెరికా అమెరికావారి కెక్లో, అట్లే ఇండియా హిందువులది. పాకిస్థానమును ప్రతిఘటించి హిందూస్థానముగా హిందూదేశమును స్థాపించెదరుగాక. అన్ని పురాతనవాగరికతలు నశింపగా హిందూత్వము నిలిచియుండుట దానికి గల భావి పురోభివృద్ధి సౌభాగ్యతలకు సూచన.

అధ్యక్షులు శ్రీ తూములూరు శివరామయ్యగారు అంత్యోపన్యాసములో ప్రతిష్టంభన అంతమొందించుటకు స్వాతంత్ర్యము సాధించుటకు మార్గమేమిటో శ్రీ కపర్దిగారు వివరించి చెప్పలేదనియు, హిందూసభవారు ప్రభుత్వమును సవర్థించారని, అది స్వాతంత్ర్యమును వాంఛించువారు చేయదగినది గాదని హెచ్చరించారు. చీటికిమాటికి కాంగ్రెసుపై కారాలు మిరియాలు నూరేదానికన్నా, స్వాతంత్ర్యసాధనకు తనుమార్గమేదో తెల్పుట మంచిదని చెప్పిరి. కె. రామనాథంగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

ఫిల్ము నిషేధం

మదరాసు, ఏప్రిలు 26:

"త్యాగభూమి" అను తమిళ ఫిల్ము ను పోలీసు కమిషనరుగారు నిషేధించిరి.

ఏ వయసులోనైనా
అజీర్ణము
కడుపులోని
అన్ని జబ్బులకు
నిరపాయకరమైనది

HEWLETT'S



హ్యూలెట్స్ మిక్చర్
70 యేండ్లకుపైగా
పేరొందినది.

4 ఔన్సులు
10 ఔన్సులు
సీసాలలో
దొరకును.

కెమిస్టులందరివద్దను బజారులలోను దొరకును.

"లివరైన్"
పిల్లల కడుపులో పట్టినప్పుడు

TIMES have changed

A.D. 1700.

దాదాపు క్రీ॥ శ॥ 1700 సం॥లో గడియారాల తయారీపులో అభివృద్ధి సూచకముగా నిమిషముల ముల్లు మొదటిసారి తలచూపెను.

A.D. 1944

ఇప్పటి ఆధునిక పుగడియారాల్లో నిమిషాల ముల్లు లేకపోతే అది అబ్బురంగా కనపడతాయి. పూర్వకాలంలో కంటె యీ రోజుల్లో మన జీవితమున కాలం యెంతో ప్రధానమైన విషయం. నిజంగా గంటలు గణనీయమైనవి. నిమిషాలు నిష్ఫలమైనవి కావు. సెకండ్లు చెప్పలేనంత అమూల్యమైనవి. అందువల్లనే దగ్గరమంచి గడియారాన్ని పుంచుకోవాలి. "వెస్టుఎండ్" వంటి గంటలు సరిగా చూపు నమ్మకమైన గడియారము. కోరినవారికి కేటలాగు ఉచితము.



రవాణాలు సక్రమంగా లేనందున ప్రకటించిన రకాలన్ని దొరక్కపోవచ్చు స్టాకుకో సరుకు వున్నంతవరకు ఆర్డర్లు సక్రమంగా నిర్వహింపబడును

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా

WEST END WATCH Co

Bombay · Calcutta



నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ. సేలం.
దక్షిణఇండియా

సప్లయికాకపోవుట దురదృష్టము
రాబిన్‌సన్స్
పేటెంటు బార్లీ

కాని నొకా వ్యాపార దిగుమతులు జరుగుట కష్టముగా నుండుటచే అది సప్లయి కాలేదు.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

అరవింద

దీర్ఘకాలము మన్నగల నాజూకు వస్త్రములు.

రకరకాల దుస్తులకు యోగ్యమైన బట్టను తయారుచేయు మిల్లుయొక్క ఈ చూడ్కుగల వస్త్రములను కొనుడు.

పీలెలు * ధోవతులు * షర్టింగులు
టవెల్లు * క్రేపులు * పాప్లిన్లు * డైనూప్సు
లాన్లు * దుస్తులు * డోరియాలు * వాయిల్స్

అరవిందు మిల్స్ లిమిటెడ్
అహమ్మదాబాదు
బ్రాంచీలు వ్యాపారస్థులు, డీలర్లు కలరు

AV. 2

రాబోవు మార్పు—



ప్రభాత్
మద్రాసు

తాల్వార్ ప్రొడక్షన్స్ లిమిటెడ్‌వారి సృష్టి
రమోలా - జ్యోతిప్రకాశ్,
రాందులారి - జ్ఞాని.

నటించిన

మంచాలి

ఫేమస్ పిక్చర్స్‌ద్వారా రిలీజు కాబడినది.

4-వ క్రిక్కిరిసిన ప్రేక్షకులం నెల

27-4-44 గురువారం నుండి **సాగర్ టాకీస్** శుక్ర, శని, ఆదివారాలలో 3 ఆటలు 2-45; 6-15; 9-30

ఇతరరోజుల్లో 2 ఆటలు.

ప్రశాంత చిత్రము ననుసరించి భార్యనుగూడ వదులుకొని గొప్ప త్యాగ మొనర్చిన ఆదర్శ రాజకుమారుడైన శ్రీరాముని దివ్యగాథ.

తన భర్త సాంగత్యముకు కోల్పోయి లవకుశులచే చెర పడలు వరకు వాల్మీకి ఆశ్రమమున నివసించి జగత్ప్రసిద్ధిగన్న జగజ్జనని సీతాదేవి పవిత్రగాథ.

ఈ ఘట్టము లన్నియు నెండి తెరమీద అతి మనోహరముగా సృష్టించిన

ప్రకాశ్ వారి

రామరాజ్య

(లవ - కుశ)

మీ దారపుత్రాదులతో తప్పక వచ్చి చూడండి

ఎవర్‌గ్రీన్‌వారి విడుదల.

హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మచిలీపట్టణము.

మీటింగు నోటీసు

హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్‌వారి వాటాదార్ల సాధారణ సమావేశము తి 13-5-44 తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు కంపెనీ ఆవరణలో యీక్రింది విషయములను చర్చించుటకు జరుగును.

కార్యక్రమం

1 ది 31-12-43 తేదీతో అంతమైన సంవత్సరమునకు ఆడిటుచేసి తయారు చేయబడిన కిమన్యూ అకౌంటు, బ్యాలెన్సుషీటు ఆమోదించుట

2 పైన వివరింపబడిన సంవత్సరమునకు డైరెక్టర్లనివేదిక నంగీకరించుట

3 1944 సంవత్సరమునకు ఆడిటరు లేక ఆడిటర్లన్నుకొని వారి వ్రతి ఫలము నిర్ణయించుట

రిటైరగు ఆడిటరు తాపికి వెంకటదాసు బిఏ, జి డి ఏ, ఆర్ ఏ గారు వీరు తిరిగి ఎన్నుకొనబడుటకు అర్హులు

4 రిటైరగు ఏడుగురు షేరుహోల్డర్ల డైరెక్టర్లస్థానే ఏడుగురు డైరెక్టర్ల నెన్నుకొనుట.

1 శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు బందరు
2 శ్రీ తాడేపల్లి శ్రీరాములుగారు, బందరు
3 శ్రీ భోగరాజు వెంకటరత్నంగారు, బందరు
4 శ్రీ చెరుకూరి రామనాథబాబుగారు, చల్లపల్లి.
5 శ్రీ పొట్నూరి స్వామిబాబుగారు, నరసన్నపేట.
6 శ్రీ మెర్ల చినవీరన్నగారు, వేళంగి, తూర్పు గోదావరిజిల్లా.
7 శ్రీమంతు రాజా యార్లగడ్డ రామకృష్ణప్రసాద్ బహద్దరుగారు, మద్రాసు.

వీరందరు తిరిగి యెన్నుకొనబడుటకు అర్హులు.

డైరెక్టర్లబోర్డు అనుమతిని.
తల్లాప్రగడ రామారావు,
జనరల్ మేనేజరు.

గనోక్వెల్

"సెగవ్యాధిని సకాలములో చికిత్స చేసి నివర్తి చేయనియెడల యావజ్జీవము అంతులేని దురవస్థలు పాలు కాగలరు. అతను వివాహము చేసి కొనిన యెడల యే పాపమెరుగని ఆతని భార్యకు కూడా వ్యాధి సంక్రమించును. పలుపాట్లుపడును. సెగ, స్రావము, పుంట, చురుకు, పోటు, వాపు, మూత్ర వ్యాధులను, "గనోక్వెల్" అద్భుతముగ తగ్గించును.
సీసా 1-8 రు. 2-8-0
అన్ని మందులషాపులలోను దొరకును."

ఈశ్వర ఫార్మసీ, మద్రాసు

గనోక్వెల్, సెగ నివారిణి

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 27:—

పేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎత్తుకోస్తే గిడ్డంగులు) క్రొత్తరకం పెసిలపప్పు దిబొ ఆఫీసువెల 71-8-0: 73-0-0 పేరుపెనగ మూటె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి తెల్కూరకం స్టాకులేదు ఎత్తుపెల్లర్ పేర్పటాక్సులోవహా 165-0-0 టు 166-0-0 పెంకాయ మూటె 38 పౌనుగల డబ్బా 1 కి 17-2-9 కొల్పరి కాయలు (పిలోపు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ దిలెవరి) ఎత్తు పెల్లరు పర్ కాండీషు కాండి 500 పౌనుగంది 1 వ రకం 201-0-0:

చక్కెర: కాన్పూరు 48-3-3. 49-8-3

బంగారు, వెండి: పవరను 1-కి (టోకుధర) 53 2-0: పవరను 1 కి (చిల్లరధర) 53-4 0 పెట్లాబంగారు తులం 77-3-0: గోల్డు మూపాతు॥ 1 కి 76-10-0: సీసు వెండి తులము 100 కి (రెడి) 141-8-0: తులంవెండి 1 కి 1-7-0.

స్వదేశీ మిల్లునూలు: మధుర మిల్లునూలు 20" నెం. (10పౌ॥లకట్ట) బూడిదెరంగు స్టాకులేదు 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-5-0 60 నెం. II(5పౌనులు) బూడిదెరంగు స్టాకులేదు 80 నెం (5 పౌనులు) 29-12-0 (కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 14-3-0: 40 నెం కామదేను (10పౌ॥) 21-12-0: 60 నెం పయనీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కొటారి (II వరకం పౌ॥ 5 కట్ట) స్టాకులేదు 60 నెం, ఆళగప్ప కాట్సిన్ (5 పౌను. 22-0-0 80 నెం పయనీరు (5 పౌనులు) స్టాకులేదు 80 నెం యితరరకాలు (5 పౌనులక) 29-0-0: 100 నెం పయనీరు స్టాకులేదు. దీటో యితర రకాలు స్టాకులేదు.

ధాన్యపు ధరలు: పంగాలు సెనగలు 215 32-14-3: పంగాలుసెనగపప్పు 215 37-4-3 కందులు 205 పౌ॥ 32-0-9: ఉద్దులు 225 పౌ॥ 32-8-9.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 26:—

న్యూయార్కు ప్రత్తి: మే 21.21/21.21 జూలై 20.71/20.72: అక్టోబరు 19.99 19.99 డిసెంబరు 19.78/19.78 జనవరి 19.70/19.70 మార్చి 19.55 / 19.55 మిడ్లింగ్ హూజరు 21.70

హనెం (గరిష్టధర) 21-21
(కనిష్టధర) 21-10

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20.68
నిన్న	,,	20 70
నేటి ముగింపు వెల		20 71
నిన్న	,,	20 68

మదరాసు రేడియో

28-4-1944 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 ఏ. వి. కారదాంబాక్. మ॥ 1-0 రేడియో మహిళామండలి. 2-30 ముడికొండన్ యం. యస్. వేలుస్వామి. మ॥ 1-40; 3-0 రికార్డులు. సా॥ 5-30; రా॥ 8-0 జి. యస్. దండపాణి (వీణ). 6-40 జంత్రసమ్మేళనం, 7-10 యం. గోవిందస్వామి నాయుడు (మురళి) 9-45 ప్రపంచవ్యవహారాలు. రా॥ 10-0 యం. గోవిందస్వామినాయుడు (మురళి)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-40 రసతరంగిణి. 7-0 యం. గోవిందస్వామినాయుడు (మురళి) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

జయప్రదమైన 9-వ వారము

టమిల్‌నాడు టాకీస్‌వారి

చెంచులక్ష్మి

వెల్లింగటన్

పూంటురోడ్ - మద్రాసు.

ప్రదర్శనాలు మామూలు.



స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్.
వాడాల, బొంబాయి 15.
నేల్సుడిపో: 21, చేకర్ స్ట్రీట్, మదరాసు.

బెజవాడలో అగ్నిప్రమాదము

బెజవాడ, ఏప్రిల్ 25:

ఈ రోజువుదయం 11 గంటల ప్రాంతమున బెజవాడ గవర్నరుపేటలో చుండూరు వెంకటరెడ్డి గారి ఇంటిఎదురువున్న షామారు 20 పూరిఇళ్లు కాలిపోయెను. వెంటనే అగ్నిశామక దళంవారువచ్చి మంటల నార్పిరి. కొనిమునిసిపాల్టీవారు వారి రూలుప్రకారం 11 గంటలకే పంపులుకట్టి వేసినందున ఇతరత్రా నీటిప్లయి కావలసి వచ్చెను. అందు ఒకరింట ఈ రాత్రే వివాహమట. అందు నిమిత్తం తెచ్చిన యావత్తు సామాను రెండువందల యూబై రూపాయల నోట్లు పరశురామప్రతి అయ్యెను. ఈ ఇళ్లు కాలిపోయినవారందరికి మలకోలు ఎడిటరు బండి బుచ్చయ్య చౌదరిగారు చుండూరు వెంకటరెడ్డిగారు భోజనముల నేర్పాటుచేసిరి. అసలు అగ్నిప్రమాదమునకు కారణం ఒక ఇంట్లో పొయ్యిమండుతూ ఇంటికి ముట్టుకొనినదని తెలియుచున్నది. ఈ మంటలో ఒక గుర్రమునకు ఒళ్లు కాలినది.

కడప మునిసిపల్ కౌన్సిలరుగారైన శ్రీ యస్. శ్రీనివాసాచార్లు, బి. ఎ. బి ఎల్ గారు కడప, ప్రొద్దుటూరు మునిసిపల్ సంఘముల పక్షమున చెన్నపురి విశ్వవిద్యాలయ సెనేటుసభకు సభ్యులుగా ఎన్నుకొనబడిరి:

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఎన్నికలు

గుంటూరు, ఏప్రిల్ 26:

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటు, సిండికేటు, అకడమిక్కు కౌన్సిలు ఎన్నికలు వాయిదా వేయ మని కొందరు సెనేటు సభ్యులు కోరినా, ప్రభుత్వము ఎన్నికలు జరుప నిశ్చయించినట్లు ఉపాధ్యక్షులు వ్రాయుచున్నారు.

హైదరాబాదు ఆంధ్ర పాఠశాల

హైదరాబాదు,(దక్కన్) ఏప్రిల్ 25:—

ఆంధ్రభాషద్వారా బాలురకు విద్య నేర్పుటకు వచ్చే జూనునుండి ఆంధ్రవిద్యాలయమను పేర ఒక మాధ్యమిక పాఠశాల నెలకొల్పుటకు శ్రీరాజాబహద్దూరు వెంకటరామారెడ్డిగారి అధ్యక్షతక్రింద ఒకసంఘ మేర్పడినది. పలువురు ప్రముఖులు విశాఖముల వాగ్దానము గావించిరి. స్వ. వి.

నూలువర్తకుల లైసెన్సు రద్దుచేయబడెను

చీరాల, ఏప్రిల్ 25:

చీరాలలో నూలు అమ్మే అగ్గరు వర్తకుల లైసెన్సు రద్దుచేయుచూ మద్రాసు రాష్ట్రీయ టెక్స్‌టైలు కమీషనరుగారు ఉత్తరువుచేసిరి. సదరు ఉత్తరువులు యిచ్చుటకై నిన్న వచ్చినవి. పైవర్తకులు అధికలాభాలకు నూలు అమ్ముచుచున్నట్లు లైసెన్సులు రద్దుచేసినట్లు తెలియుచున్నది. (స్వ. వి)

పేరాలలో నూరు మగ్గములు మూతబడినవి

వర్తకులు నూలును అధికరేట్లకు అమ్ముచున్నారనియు అందువల్ల నేత నేయు వారికు నూలు న్యాయమైన ధరలకు అందడములేదనియు అందువల్ల 100 మగ్గములు పనిలేక మూతబడినవనియు ఈవిషయము చేనేత పనివారలు టెక్స్‌టైలు అధికారులకు తెలియపరచినట్లును వారు ఈవిషయమై విచారించుచున్నట్లును తెలియుచున్నది. (స్వ. వి)

హైస్కూలు స్థాపన

బెజవాడ, ఏప్రిల్ 25:

బెజవాడ తూర్పు బస్తీ విద్యార్థులు చదువుకొనుటకు పాత బస్తీకి వెళ్లవలసియుండెను. ఇప్పుడు గవర్నరుపేటలో మునిసిపాల్టీవారు ఒక హైస్కూలు పెట్టవలెనని నిశ్చయించి హైస్కూలు రావుహాబు డాక్టరు గోవిందరాజులు నాయుడుగారు హైస్కూలుకు ముద్దా నారాయణశర్మగారు విద్యాశాఖా డైరక్టరుగారిని ఇన్‌టర్వ్యూ చేయగా వారు అంగీకరించిరని తెలియుచున్నవి. అందువల్ల విద్యార్థుల ఇక్కట్లు తగ్గినవని ప్రజలు సంతసించుచున్నారు.

రిసైజస్ క్లబ్

రేపల్లె, ఏప్రిలు 24:

రిసైజస్ క్లబ్ యొక్క ప్రథమ సమావేశము నేడు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ కొట్టాపాటి వేంకటాచలపతిరావుగారు ప్రారంభించిరి. జి. యస్. హరి, కే. వి. రాఘవయ్యగార్లు మాటాడినారు.

ఛేర్మెను రాజీనామా ఆమోదము

హిందూపురము, ఏప్రిల్ 25:

నిన్నటిరోజు సాయంత్రం 4 గంటలకు హిందూపురము పురపాలక అవసర సమావేశము వైస్ ఛేర్మెను శ్రీ ధూపాళం వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగి అధ్యక్షులుగానుండిన శ్రీ కట్టా వెంకటశేషయ్యగారి రాజీనామాను ఆమోదించిరి.

హిందూపురం పురపాలకసంఘమును 1 సంవత్సరకాలము ఎందుకు రద్దుపరచగూడదో 1 నెలలోగా తెలుపవలసినదిగా ప్రభుత్వంవారినుండి వచ్చిన జి. ఒ. విషయము నిన్న చర్చింపబడెను సదస్యులు నిన్న చర్చింపబడెను సదస్యులు నొసగడానికి సభను 26వ తేదీకి వాయిదా వేసిరి. (స్వ. వి.)

ఢిల్లీ ఆంధ్ర గ్రంథాలయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:

ఢిల్లీ ఆంధ్రగ్రంథాలయం,తరఫున నిన్న శ్రీ మైసూరు దివాను న్యాయపతి మాధవరావుగారికి సన్మానం జరిగింది. మాధవరావుగారు గ్రంథాలయం వసతి గృహప్రవేశం జరిపారు.

శ్రీ కపిల కాశీపతిగారు ఢిల్లీ ఆంధ్రుల తరఫున శ్రీ మాధవరావుగారికి ఆశీర్వచన పత్రం సమర్పించారు. శ్రీ మాధవరావుగారు రాష్ట్రేతరాంధ్రుల విషయం ముచ్చటించి, నవ్యసాహిత్యం ప్రోత్సహించాలన్నారు. తెలుగు సాహిత్యంలో కొత్త పోకడలు చాలామంచివనీ, ఢిల్లీలోవున్న గ్రంథాలయాలవంటి సంస్థలు నవ్యసాహిత్యానికి దోహదం చెయ్యాలనీ చెప్పారు.

సభవారికి వందనాలు అర్పిస్తూ శ్రీ యండమూరి సత్యనారాయణగారు ప్రవాస సాహిత్య పరిషత్తు స్థాపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. (ఒ. వి)

21 వ ఆంధ్ర వైద్య సమ్మేళనము

పై సమ్మేళనము హైద్రాబాద్‌నందు జరుగుటకు కొన్ని బలీయమైన ఆటంకము తేర్పడినందున అచట జరుగదు. కనుకయే జిల్లా వారైనా జరుపదలచిన వారు తమ ఆహ్వానమును డాక్టరు పసుపులేటి కృష్ణమూర్తిగారు కార్యదర్శి, ఆంధ్ర వైద్యమండలి తెనాలి అను అడ్రస్‌కు మే 15 తేదీలోపున అందునట్లు పంపవలయునని హెచ్చరించుచున్నానని వేదాల తిరుమల వెంకట రామానుజస్వామి వ్రాయుచున్నాడు.

నీళ్ల కష్టము

గుంతకల్లు, ఏప్రిల్ 25:

స్థానిక ప్రముఖులు, అనంతపురము జిల్లా మాజిస్ట్రేటు శ్రీ రామచంద్రన్‌గారికి, ఈ గ్రామనీళ్ల యిబ్బందిని తీర్చవలయునని వేడుతూ 22 వ తేదీ శుక్రవారం ఒకటి సమర్పించారు.

పంచాయతీబోర్డు ప్రసిడెంటు శ్రీ ఆర్. సుబ్బయ్యగారు, తిమ్మనచర్ల రైల్వే స్టేషనుకు సంబంధించిన భూమిలో బావి త్రవ్వడానికి ఉచితముగా స్థలము ఇస్తామని వాగ్దానము చేశారు. కలెక్టరుగారు యీ స్థలమును చూచి త్వరలో కలసినది చేసేటట్లు చెప్పారు.

18 తేదీన యాడికి గ్రామములో శ్రీ చిన్నస్వామిరాజుగారి అధ్యక్షత క్రింద వుచిత పశువులయము స్థాపించడమైనది.

ప్రపంచవిమానయానం

మాస్కో, ఏప్రిల్ 25:

యూరప్, ఆసియా, ఆఫ్రికా ఖండాలలో ముఖ్యమైన ప్రపంచపు రహదారులు వుండే తావులలో అమెరికనులకు శ్రద్ధ యెక్కువైనదనీ, ఖండాంతరాలలో గల చమురు విషయంలో వారికి యెంత శ్రద్ధ గలదో, అంతశ్రద్ధ రహదారులపై గలదని 'రెడ్ స్టార్'లో గోఫ్ మన్ అమెరికా కంపెనీలను గురించిన ఒక వ్యాసంలో ప్రకటించెను. యుద్ధానంతరం ఏర్పడగల ప్రపంచ విమానయానం సర్వీసుల కోసరంగా, ఇప్పటినుంచే ఖండాంతరాలలో కాలూని వుండవలెనని అమెరికనులు ప్రయత్నిస్తున్నారని గోఫుమను తెలియజేసెను.

మేడలపై విమానాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 25:

యుద్ధానంతరం ఉన్నత మేడ మీదనే విమానాలనుండి దిగే ఏర్పాట్లు చేసే విషయమై న్యూయార్కు వర్తకులు కొందరు భవన నిర్మాతతో ఆలోచిస్తున్నారు. ఈ ఏర్పాటు ల్ల ఎక్కువ జన సమ్మర్దము ఉండే వీధులను జేరగాండ్రు పై నుండియే దాటి వేరే అంగళ్ల డాబాల మీద దిగి తమ కార్యములు నెరవేర్చుకొనుటకు వీలగును. (రాయిటరు.)

గోదావరి పుష్కరానికి పోరాదు

గోదావరి పుష్కరముల ఉత్సవములు యీసంవత్సరం జులయిలో జరుగును. అదనంగా రైళ్లుచేయరు. కనుక రైలుప్రయాణాలు యీరోజులలో కష్టం కావున యాత్రికులు పోరాదని ప్రభుత్వవారు సలహా ఇచ్చుచున్నారు.

గోదావరి కృష్ణా జిల్లా రిజిస్ట్రారు

శ్రీ కె. సత్యనారాయణగారు ఏలూరు జాయింటు సబ్‌రిజిస్ట్రారు వ. గోదావరి-కృష్ణాజిల్లా రిజిస్ట్రారుగ ఏప్రిలు 29 నండి నియమింపబడిరి. అక్కడున్న ఎ. జె. అజరయ్యగారు సెలవొసంగబడిరి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నెయ్యి సప్లయి చేయుటకు టెండరు

కరిసత్రమైన చెన్నకాచిన నెయ్యి షుమారు 10,000 పౌండ్లు సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. 1944 మే, జూన్ నెలలలోగా రెండు లాట్లుగా సప్లయిచేయవలెను. (1) 7,800 పౌండ్లు రాయపురంలోని గ్రెయిన్ స్టాక్ డిపోకు, (2) 2,200 పౌండ్లు బెజవాడలోని గ్రెయిన్ షాపుకు సప్లయి చేయవలెను.

2. సప్లయిదారుయొక్క స్వంతపబ్బాలలో నికరము 8.1/కి పౌండ్ల యూనిటు ఒకటింటికిధరలు తెలియజేయవలెను. ఈ రైల్వేతాలూకు పేర్కొన్న గ్రెయిన్ షాపులలో నెయ్యి అమ్మినతరువాత సదరు ఖాళీడబ్బాలు తిరిగి వాపసుచేయబడును. కంట్రాక్టు కాలపరిమితికి ఖరీదు ఒకవిధంగా వుండి, అమ్మకంపన్ను చేరివుండవలెను.

3. మద్రాసు, పార్కుటౌన్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, హేమస్టర్ & క్యాషియర్ వద్దకు 2E0/- ధరావతుమొత్తము చెల్లించి సదరు రశీదును టెండరుతో పంపవలెను. ఈ డబ్బు తిరిగి వాపసు చేయబడును.

4. కంట్రాక్టు సక్రమముగా నెరవేర్చుటకు రు 1000/- లు డిపాజిటు కట్టవలెను. దీనికి వడ్డీ యివ్వబడదు.

5. సీలువేసిన కవర్లలో ధరలు పంపవలెను. కవరుపైన "ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు నెయ్యి సప్లయి" అని వ్రాయవలెను. టెండర్లు దరఖాస్తు సంతకము చేసినవారికి 1944 మే 8 వ తేదీకి మించకుండ చేరునట్లు పంపవలెను.

6 తక్కువ టెండరు గాని మరే టెండరుగాని విధిగా అంగీకరింపవలసినబాధ్యత దరఖాస్తు సంతకము చేసినవారికి లేదు. అవసరమైనయెడల కంట్రాక్టులో కొంతభాగమే యిచ్చుటకు కంపెనీవారికి అధికారము కలదు.

ఫుడ్ కంట్రోలరు,
ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, పార్కుటౌన్, మద్రాసు

గోస్రిస్ లిమిటెడ్

ఎర్నాకులం (కొచ్చిన్ స్టేట్)

మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ కేరళవర్మ, ఎం.ఏ., ఆర్.ఎ., కొచ్చిన్ యువరాజు.

ఇనపస్కూళ్లు, తీగమేకులు, ఏనుగ, సింహంమార్కు మెరుగుకాగితములు, యెమెరీపేపరు, గుడ్డ, దేశీయబిరడాలు, వాసన కొబ్బరినూనెలు, టాయిలెట్ పౌడర్లు, సబ్బులు, క్షౌరపుకత్తులు, దువ్వెనలు దొరకును.

వివరములకు:— వారణాశి పట్టాభిసీతారామయ్య,
ఆంధ్రజిల్లాలన్నిటికీ, నైజాండొమినియనులకు, బిజినెస్ ఆర్గనైజరు,
గోస్రిస్ లిమిటెడ్, గాంధినగర్, బెజవాడ.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

నాణ్యమైన సన్ననూలూ అల్లికదారములు.

గుణమునకూ, నమ్మకమునకూ అరశతాబ్దముపైబడి అఖిలభారత ఖ్యాతిపొందియున్న "ఖటావ్" నూలులు, దారములు మీకు పూచీగా తృప్తి నివ్వగలవు.

నూలు: సింగిల్ కౌంటు 60 నుండి 150వరకు బూడిదరంగువి, తెలుపు చేసినవి. డబుల్ కౌంటు 2/140 వరకు బూడిదరంగువి. తెలుపు చేసినవి, మెర్సిరైజ్ చేసినవి.

అల్లికదారములు 4 మొదలు 6 పేటల దారములు. బూడిదరంగువి. తెలుపు చేసినవి, రంగు వేయబడినవి, మెర్సిరైజ్ చేసినవి.

ఖటావ్
నాణ్యమునకు పెట్టినదిపేరు

ది ఖటావ్ మెకన్టి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్
బొంబాయి 8

KM 14

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras